

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా

సంపుటి : 7 సంచిక : 288 ఆదివారం 20- 09 - 2026 ఎడిటర్ : బరిగెల శివ ■ పేజీలు : 8 ■ వెల : 5.00

పబ్లిషర్స్ : తెలంగాణ హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ విజయవాడ, ఢీల్లీ, కర్ణాటక, బెంగళూర్, తమిళనాడు చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్







- పేదలకు అండగా నిలబడడం అదృష్టం.
- సక్సెస్ మార్గానికి సహకారవంతులు ఎంతో గొప్పోళ్ళు.
- సమస్యలను పరిష్కరించడంలో ఎంతో సంతోషం ఉంటుంది.
- పేద విద్యార్థుల ఉన్నత విద్యకు సహకారం అందించాలి.
- వెనుకబడిన పేదలను వెదికి తోడ్పాటును అందించాలి.
- పేద ప్రజల కష్టాలకు పెద్దదిక్కుగా నిలువాలి.
- రాజకీయం లేకున్నా అంతులేని ప్రజా సేవ చేయగలం.
- సమాజం గుర్తించిన వ్యక్తులే గొప్ప సేవ చేయగలరు.
- పేదలకు సేవ చేయాలనే సహృదయ భావం బలంగా ఉండాలి.
- పేదల సేవకులను చరిత్ర ఎప్పుడు మరవదు.










సమస్యలు పరిష్కరించే క్రమంలో మానవత్వం చాటుకోవడంలో మరువలేని గొప్ప అనుభూతి దాగుంటుందని డాక్టర్ బరిగెల శివ అభిప్రాయపడ్డారు.పేదలకు సేవ చేయడం పేద విద్యార్థులకు అండగా నిలబడడం ఎంతో అదృష్టం లాగా భావిస్తామన్నారు.ఒక పేదింటి బిడ్డ ఎంబిబిఎస్ సీటు సంపాదించుకొని కనీసం ఫీజు కట్టలేని స్థితిలో సీట్ కోల్పోతామేమోనని ఎంతో దిగులుపడిన సందర్భంలో కష్టపడి సంపాదించుకున్న ఎంబీబీఎస్ సీటు చేజారి పోకూడదని నా దృష్టికి వచ్చిన మరుక్షణమే నేను స్థాపించుకొనిన జై భీమ్ పత్రికలో కథనాన్ని ప్రచురించడంతోపాటు సమాజంలో మానవత్వం కలిగిన దాతలు ముందుకు వచ్చి కుమారి అకిరాకు సహాయపడాలని కోరడంతో ఎంబీబీఎస్ సీటుకు సరిపడా ఫీజు చెల్లించుటకు సహకరించి ఆర్థిక సహాయం అందించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.

# మానవత్వం మరువలేని నేస్తం

## ఎంబీబీఎస్ విద్యార్థిని అకిరా ఆశయాన్ని నెరవేర్చిన మానవీయమూర్తి డాక్టర్ బరిగెల శివ



**హైదరాబాద్, సెప్టెంబర్ 19, జై భీమ్‌డెస్క్:** మంచితనానికి మానవత్వం తోడైతే ఎంతటి సమస్యనైనా సునాయాసంగా పరిష్కరించుకోగలమని అకిరాకు తోడ్పాటునందించిన విషయం స్పష్టం చేస్తుందన్నారు. కష్టంలో ఉన్న వ్యక్తులకు నేను ఉన్నాను అనే భరోసా కల్పించడం సగం సమస్యను పరిష్కరించినట్లేనని అదే సందర్భంలో కల్మషం లేకుండా సహాయం అందించగలడం అద్భుతమైన అనుభూతిని కలిగిస్తుందని తెలిపారు.


**పేద విద్యార్థులను ఆదుకోవాలి.**

సమాజంలో ఆర్థికంగా స్థిరపడిన వాళ్లందరూ వాళ్ల వాళ్ల ప్రాంతాల్లో ఉన్నత విద్యా కోసం ఆరాటపడుతూ ఆర్థికపరమైన సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న పేద విద్యార్థులకు పూర్తిస్థాయిలో సహాయ సహకారాలు అందిస్తూ ఆర్థికపరమైన సమస్యల నుండి వాళ్లకు రక్షణ కల్పించే విధంగా సహకరించడం అద్భుతమైన మానవత్వం కలిగిన గొప్ప మనస్కులు మాత్రమే అది సాధ్యమవుతుందంటూ అభివర్ణించారు.కొంతమంది కలెక్టర్లు,కొంతమంది పోలీసు అధికారులు,వ్యక్తిగతంగా పేదలకు చేస్తున్న సేవలను ఎక్కడ బయటకు తెలపకుండా ఎన్నో రకాల సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్నారని అందులో భాగంగా అనాదాశ్రమాలను వృద్దాశ్రమాలను బ్లైండ్ ఆశ్రమాలను వికలాంగుల ఆశ్రమాలను కొనసాగిస్తున్న గొప్ప గొప్ప మనస్కులు సేవా కార్యక్రమాల్లో ముందుకు సాగుతున్నారని అభినందించారు.సమాజం అద్భుతంగా రూపు దాల్చాలంటే పేద విద్యార్థులకు కావలసినంత చదువును అందించగలిగితే సమాజ పురోగతి తనంతట తానే అభివృద్ధి చెందగలదని ఆశాభావం వ్యక్త పరిచారు.అకిరా లాంటి పేద విద్యార్థినిలు సమాజంలో ఎంతోమంది ఉన్నారని వాళ్ళందరికీ సహాయం అందించడానికి రాజకీయ పాలకులు ప్రతిపక్ష పాలకులు ప్రభుత్వాధికారులు ప్రభుత్వ ఉన్నత అధికారులు పోలీస్ అధికారులు వ్యాపారవేత్తలు న్యాయవాదులు ప్రజాస్వామ్యవాదులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

**పేదల సేవ స్ఫూర్తి దాతలను స్మరించుకోవడమే.**

సాధారణంగా పేదలకు సహాయం చేయడానికి ముందుకు రావడంలో ఎక్కువ శాతం ఎవరికి మనసు ఒప్పుకోదని అలాంటి సందర్భాల్లో పేదలకు సేవ చేయడానికి స్ఫూర్తిదాయకమైన వ్యక్తిత్వం కలిగిన గొప్ప గొప్ప వ్యక్తులకు మాత్రమే సాధ్యమవుతుందన్నారు. అలాంటి సేవలు చేస్తున్న సందర్భంలో వాళ్లకు అత్యంత ఇష్టమైన సేవా ప్రదాతలను స్మరించుకుంటారని తెలియజేశారు తన మట్టుకైతే పేద విద్యార్థులకు సేవ చేయాలనే తపన కలిగిన ప్రతి సందర్భంలో ఒకే ఒక్క మహానేత మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి గుర్తుకు వస్తారని తన సేవాస్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని పేదలకు సేవ చేసే క్రమంలో ముందుకు సాగుతున్నారని తెలియజేశారు.కోట్ల మంది విద్యార్థులకు ఉచితంగా విద్యను అందించాలి అనే ఉదార స్వభావాన్ని చాటుకున్న వైయస్సార్ వెనుకబడిన తరగతులకు వెనుకబడిన విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ స్కీం తీసుకువచ్చి పేద ప్రజల.. మిగతా 2లో








## కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య లోపాయికారీ ఒప్పందం

**రాజన్న సిరిసిల్ల జిల్లా, జైభీమ్‌న్యూస్:** హిందూ పండుగలను చులకనగా చూస్తే ఊరుకునేది లేదని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. వినాయక నిమజ్జన ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా ప్రభుత్వం ముందుగానే చర్యలు తీసుకోవాలని కోరారు. కాలువల్లో నీళ్ల వదలకపోతే వినాయక విగ్రహాలను రోడ్లపై ఉంచాల్సిన పరిస్థితి వస్తుందని బండి సంజయ్ అన్నారు. పరిస్థితి చేయి దాటకముందే నిమజ్జన ఏర్పాట్లపై సమీక్ష చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రైవేట్ భూముల్లోకి వెళ్లే అధికారం ఎవరికీ లేదని స్పష్టం చేశారు. అధికార కాంగ్రెస్ నేతలకు తాము అధికారంలో ఉన్నామనే విషయం గుర్తున్నట్లుగా లేదని బండి సంజయ్ విమర్శించారు. ప్రభుత్వం వద్ద భూదోపిడీకి సంబంధించిన ఆధారాలు ఉన్నాయని చెబుతున్నప్పుడు చర్యలు తీసుకునే ధైర్యం లేదా? అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ లక్ష కోట్ల విలువైన భూ దోపిడీకి పాల్పడిందని తేల్చేందుకు మూడేళ్లు పట్టిందా? అని నిలదీశారు. ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తి తలుచుకుంటే మూడు గంటల్లోనే అన్ని ఆధారాలను.. మిగతా 2లో

## విద్యార్థుల యూనిఫాంపై సీఎం కీలక ఆదేశాలు..

**హైదరాబాద్, సెప్టెంబర్ 19, జైభీమ్‌న్యూస్:** విద్యార్థుల యూనిఫాం రూపకల్పన, పంపిణీపై తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. యూనిఫాంను మరింత ఆకర్షణీయమైన రంగుల్లో రూపొందించాలని, డిజైన్లలో వైవిధ్యానికి ప్రయత్నించాలని అధికారులను ఆదేశించారు. వచ్చే విద్యా సంవత్సరం పాఠశాలలు తెరిచిన రోజే విద్యార్థులకు యూనిఫాంలు అందేలా ముందస్తు ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. యూనిఫాం, ఇతర విద్యా సామగ్రి పంపిణీపై నిర్వహించిన సమీక్షలో ఈ మేరకు సీఎం అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ ఏడాది ఇప్పటికే ఒక జత యూనిఫాం పంపిణీ పూర్తయిందని, రెండో జతను ఈ నెలాఖరులోగా అందించనున్నట్లు అధికారులు సీఎంకు వివరించారు. కేజీబీవీలు, మోడల్ స్కూళ్ల విద్యార్థులకు రెండు జతల యూనిఫాంలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.విద్యార్థులందరికీ నోట్‌బుక్స్ పంపిణీ కూడా పూర్తయిందని, హాస్టళ్లు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు అవసరమైన ఇతర సామగ్రిని కూడా అందించినట్లు అధికారులు వెల్లడించారు. వచ్చే విద్యా సంవత్సరానికి విద్యార్థుల సంఖ్యను అంచనా వేసేటప్పుడు ప్రస్తుత సంఖ్యకు అదనంగా 10 శాతం వరకు తీసుకుని యూనిఫాంలు, ఇతర సామగ్రి కోసం ముందస్తు ప్రణాళిక రూపొందించాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. సరఫరాలో ఎలాంటి జాప్యం లేకుండా పాఠశాలలు ప్రారంభమయ్యే నాటికే విద్యార్థులకు అవసరమైన వస్తువులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ ఏడాది అందించిన యూనిఫాం, ఇతర సామగ్రి నాణ్యతపై తల్లిదండ్రులు సంతృప్తి వ్యక్తం చేశారని సీఎం పేర్కొన్నారు. వచ్చే ఏడాది కూడా నాణ్యత విషయంలో రాజీ లేకుండా, విద్యార్థులకు సకాలంలో సామగ్రి అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచిం చారు.




అకీరా ఎంబిబిఎస్ ఆశయాన్ని నెరవేర్చిన డాక్టర్ బరిగెల శివ మిగతా 6లో..

రూ.14 వేల లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన ఎస్టీ హాస్టల్ వార్డెన్ మిగతా 4లో..


## కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ విమర్శలు

**వనపర్తి, సెప్టెంబర్ 19, జైభీమ్‌న్యూస్:** జిల్లాలోని పెబ్బేరు పట్టణంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పర్యటించారు. వనపర్తి జిల్లా పెబ్బే రులో రైతులతో సమావేశమైన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసి డెంట్ కేటీఆర్.. వారి కష్టాలను అడిగి తెలుసుకున్నారు. రైతులు విద్యుత్ సరఫరా సరిగా లేకపోవడం, లోఓల్టేజ్, తరచూ విద్యుత్ కోతలతో మోటార్లు కాలిపోతున్నాయని తన దృష్టికి తీసుకొచ్చారని కేటీఆర్ తెలిపారు. ఆరు గంటలకు మించి విద్యుత్ సరఫరా కావడం లేదని రైతులు చెబుతున్నారని పేర్కొన్నారు. రైతుల సమస్యలను తెలుసుకునేందుకు రెండు సబ్‌స్టేషన్లకు రైతులతో కలిసి వెళ్లామని.. అక్కడ అధికారులు సరైన సమాధానం చెప్పలేక పోయారని అన్నారు. ప్రకృతి సమృద్ధిగా నీళ్లు ఇచ్చినా రైతులకు సాగునీరు అందడం లేదని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పాలమూరులో పెండింగ్ ప్రాజెక్టులను రన్నింగ్ ప్రాజెక్టులుగా మార్చి ఏడు లక్షల ఎకరాలకు సాగునీరు అందించామని కేటీఆర్ పేర్కొన్నారు. చెక్‌డ్యామ్‌లు, చెరువులు నింపడంతో పాటు వరదలు వచ్చినప్పుడు నీటిని మళ్లించి రైతులకు అందించేవారమని చెప్పారు. కృష్ణా జలాల విషయంలో తెలంగాణ ప్రభుత్వం ముందుచూపుతో వ్యవహరించడం లేదని కేటీఆర్ ఆరోపించారు.





## అనర్హత వేటుపై సుప్రీంను ఆశ్రయించిన దానం నాగేందర్..

**హైదరాబాద్, సెప్టెంబర్ 19, జైభీమ్‌న్యూస్:**
తెలంగాణ రాజకీయాల్లో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఖైరతాబాద్ ఎమ్మెల్యేగా ఉన్న దానం నాగేందర్‌పై అనర్హత వేటు వేస్తూ తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ ఆయన సుప్రీంకోర్టును ఆశ్రయించారు. శని వారం మధ్యాహ్నం అత్యున్నత న్యాయస్థానంలో స్పెషల్ లీవ్ పిటిషన్ (ఎస్ఎల్‌పీ) దాఖలు చేశారు. దీంతో ఇప్పుడు దానం నాగేందర్ దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు విచారణకు స్వీకరిస్తుందా.. లేదా.. ఒకవేళ స్వీకరిస్తే తదుపరి న్యాయ ప్రక్రియ ఎలా సాగుతుంది అనే అంశాలపై ఆసక్తి నెలకొంది. దానం నాగేందర్‌పై అనర్హత వేటు వేస్తూ తెలంగాణ హైకోర్టు శుక్రవారం సంచలన తీర్పు వెలువరించిన సంగతి తెలిసిందే. బీఆర్ఎస్ తరఫున 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఖైరతాబాద్ నుంచి గెలిచిన దానం నాగేందర్ .. అనంతరం కాంగ్రెస్‌లో చేరారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో సికింద్రాబాద్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేశారు. అప్పటికి ఆ యన ఎమ్మెల్యేగా కొనసాగుతుండటాన్ని ప్రస్తావిస్తూ బీజేపీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి అనర్హత పిటిషన్లు దాఖలు చేశారు. ఈ పిటిషన్లపై విచారణ జరిపిన హైకోర్టు.. స్పీకర్ గడ్డం ప్రసాద్ గతంలో ఇచ్చిన నిర్ణయాన్ని పక్కనపెట్టి దానం నాగేందర్‌ను అనర్హుడిగా ప్రకటించింది. రాజ్యాంగంలోని పదో షెడ్యూల్ నిబంధనల ప్రకారం ఈ అనర్హత వర్తిస్తుందని పేర్కొంది. హైకోర్టు తీర్పు ప్రకారం అనర్హత 2024 ఏప్రిల్ 23వ తేదీ నుంచి అమల్లోకి వస్తుందని పేర్కొంది. అలాగే ఖైరతాబాద్ అసెంబ్లీ స్థానం ఖాళీగా ఉన్నట్లు పరిగణనలోకి తీసుకోవాలని.. తీర్పు ప్రతు లను అసెంబ్లీ స్పీకర్ కార్యాలయంతో పాటు ఎన్నికల సంఘానికి పంపాలని రిజిస్ట్రీని ఆదేశించింది. హైకోర్టు తీర్పుపై తదుపరి న్యాయపోరాటంలో భాగంగానే దానం నాగేందర్ ఎస్ఎల్‌పీ దాఖలు చేశారు. అయితే కేవలం ఎస్ఎల్‌పీ దాఖ లు చేయడంతో హైకోర్టు తీర్పుపై ఆటోమేటిక్‌గా స్టే వచ్చినట్లు కాదని న్యాయ నిపుణులు చెబుతున్నారు. ముందుగా సుప్రీం కోర్టు పిటిషన్‌ను పరిశీలించి దానిని విచారణకు స్వీకరించాలా లేదా అనే అంశంపై నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది. ఎస్ఎల్‌పీని విచారణకు స్వీకరించి అప్పీల్‌కు అనుమతిస్తే.. హైకోర్టు తీర్పులోని న్యాయపరమైన అంశాలను సుప్రీంకోర్టు పరిశీలించే అవకాశం ఉంటుంది. అదే సమయంలో హైకోర్టు తీర్పు అమలుపై మధ్యంతర ఉపశమనం కోరితే.. దానిపై కూడా సుప్రీంకోర్టు నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది. అందు వల్ల దానం నాగేందర్ పిటిషన్ దాఖలు చేయడం ఒక దశ కాగా.. దానిని సుప్రీంకోర్టు ఎలా స్వీకరిస్తుంది, తదుపరి ఎలాంటి ఆదేశాలు ఇస్తుంది అనేది కీలకంగా మారింది. ఇదే కేసులో పిటిషనర్లు అయిన బీజేపీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి సుప్రీంకోర్టులో కేవియట్లు దాఖలు చేశారు. దానం నాగేందర్ హైకోర్టు తీర్పు ను సవాలు చేస్తూ సుప్రీంకోర్టును ఆశ్రయిస్తే తమ వాదనలు కూడా వినాలని వారు కేవియట్ ద్వారా కోరారు. కేవియట్ ఉండటం వల్ల పిటిషన్‌పై ఏకపక్షంగా ఆదేశాలు జారీ చేయ కుండా సంబంధిత పక్షానికి నోటీసు లేదా వాదనలు వినే అవకాశం ఉంటుంది. దీంతో దానం నాగేందర్ ఎస్ఎల్‌పీపై జరిగే తదుపరి విచారణలో ఈ ఇద్దరు నేతల తరఫున న్యాయ వాదుల వాదనలు కూడా ప్రాధాన్యం సంతరించుకునే అవ కాశం ఉంది. హైకోర్టు తీర్పుతో ఖైరతాబాద్ అసెంబ్లీ స్థానం ఖాళీగా పరిగణించాల్సిన పరిస్థితి ఏర్పడింది. అయితే దానం నాగేందర్ సుప్రీంకోర్టును ఆశ్రయించడంతో ఇప్పుడు తదుపరి న్యాయపరిణామాలపై ఉత్కంఠ నెలకొంది. సుప్రీంకోర్టు ఎస్ఎల్‌పీని స్వీకరిస్తుందా.. మధ్యంతర ఉపశమనం ఇస్తుందా.. హైకోర్టు తీర్పుపై తదుపరి విచారణకు మార్గం సుగమం చేస్తుందా అనే అంశాలపై స్పష్టత రావాల్సి ఉంది. మరోవైపు దానం నాగేందర్ మాత్రం ప్రజాక్షేత్రంలో పోరాడతానని.. అవసరమైతే ఉప ఎన్నికకు సిద్ధంగా ఉన్నానని ఇప్పటికే కీలక వ్యాఖ్యలు చేశారు.

## రాత్రివేళల్లో వాహనాల బ్యాటరీలు
# చోరీ చేస్తున్న నిందితుడి అరెస్ట్

**- రూ.లక్ష విలువైన 16 బ్యాటరీలు స్వాధీనం..**
**ఐదు చోరీ కేసులు ఛేదించిన కేయూసీ పోలీసులు**

**భీమారం, సెప్టెంబర్ 19 (జై భీమ్ క్రైమ్ న్యూస్)**
రాత్రివేళల్లో రోడ్లపై పార్క్ చేసి ఉన్న ట్రాక్టర్లు, లారీలను లక్ష్యంగా చేసుకుని వాటి బ్యాటరీలను చోరీ చేస్తున్న నిందితుడిని కాకతీయ యూనివర్సిటీ పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుడి నుంచి సుమారు రూ.1 లక్ష విలువైన 16 వాహనాల బ్యాటరీలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం.. పస్తం అయిలు కుమార్ (35), తండ్రి నర్సయ్య, ఆటో డ్రైవర్‌గా పనిచేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. బాలసముద్రం, హనుమకొండలో నివాసం ఉంటున్న అతను స్వస్థలం వరంగల్‌లోని ఏనుమాముల బాలాజీనగర్‌గా పోలీసులు తెలిపారు.

ఆటో నడపడం ద్వారా వచ్చే ఆదాయం కుటుంబ పోషణకు సరిపోక పోవడంతో పాటు మద్యపానానికి అలవాటు పడిన నిందితుడు చోరీలకు పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. గతంలో కూడా చోరీ కేసుల్లో నిందితుడిగా ఉన్న అతనిపై పలు కేసులు నమోదైనట్లు పేర్కొన్నారు. 2012లో వరంగల్ బస్టాండ్‌లో సెల్‌ఫోన్ల చోరీకి పాల్పడిన ఘటనలో ఇంతేజార్‌గంజ్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైనట్లు, గతంలో మొత్తం 36 చోరీ కేసుల్లో నిందితుడిగా ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. ఇటీవల కాలంలో





రాత్రివేళల్లో ఆటోలో తిరుగుతూ జవహర్ కాలనీ, వడ్డేపల్లి, మిల్స్ కాలనీ, మడికొండ తదితర ప్రాంతాల్లో పార్క్ చేసి ఉన్న ట్రాక్టర్లు, లారీలను గుర్తించేవాడు. అనంతరం రాత్రి సమయంలో ఎవరూ లేని సమయంలో ఆయా వాహనాల బ్యాటరీలను తొలగించి చోరీ చేసేవాడని పోలీసులు తెలిపారు. ఈ విధంగా వాహనాల బ్యాటరీలు వరుసగా చోరీ కావడంతో కాకతీయ యూనివర్సిటీ, మడికొండ, మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ల పరిధిలో మొత్తం ఐదు కేసులు నమోదయ్యాయి. ఈ కేసులను పోలీసులు సవాల్‌గా తీసుకుని దర్యాప్తు ప్రారంభించారు. దర్యాప్తులో భాగంగా అనుమానితుల కదలికలను పరిశీలిస్తూ నిందితుడిని గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల విచారణలో నిందితుడు ఐదు చోరీలకు పాల్పడినట్లు అంగీకరించినట్లు తెలిపారు. అతని వద్ద నుంచి రూ.1,00,000 విలువైన 16 బ్యాటరీలను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు వెల్లడించారు. దీంతో వాహనాల బ్యాటరీల చోరీకి సంబంధించిన ఐదు కేసులను ఛేదించినట్లు తెలిపారు. రాత్రివేళల్లో వాహనాల బ్యాటరీలను చోరీ చేస్తూ పోలీసులకు సవాల్‌గా మారిన నిందితుడిని ప్రత్యేక దృష్టితో దర్యాప్తు చేసి త్వరిత గతిన అరెస్ట్ చేయడంలో కృషి చేసిన కేయూసీ పోలీస్ ఇన్‌స్పెక్టర్ ఎస్. రవికుమార్, ఎఎస్ఐ కె. నవీన్ కుమార్, క్రైమ్ సిబ్బంది అహ్మద్ పాషా, రాజశేఖర్లను హనుమకొండ ఏసీపీ నర్సింహారావు, సెంట్రల్ జోన్ డీసీపీ ధార కవిత, వరంగల్ పోలీస్ కమిషనర్ శ్వేత, ఐపీఎస్ ప్రత్యేకంగా అభినందించారు. వాహన యజమానులు రాత్రివేళల్లో తమ వాహనాలను సురక్షిత ప్రదేశాల్లో పార్క్ చేయాలని, బ్యాటరీల భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని పోలీసులు సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా వాహనాల కదలికలు కనిపించినప్పుడు వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

## ఘనంగా గణపతి అన్నదాన మహోత్సవం

**పెద్దపల్లి జిల్లా/కనగర్తి, 17 సెప్టెంబర్ 2026 (జై భీమ్ న్యూస్)**
పెద్దపల్లి జిల్లా కనగర్తి గ్రామంలోని భగత్‌సింగ్ నగర్‌లో వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా గణపతి అన్నదాన మహోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. గణనాథుని నామస్మరణలు, భక్తుల సందడి, ఆధ్యాత్మిక కార్యక్రమాలతో భగత్‌సింగ్ నగర్‌లో పండుగ వాతావరణం నెలకొంది. ఉత్సవాల్లో భాగంగా గణపతి విగ్రహానికి ప్రత్యేక పూజలు, హారతులు నిర్వహించిన అనంతరం భక్తుల కోసం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. జై భీమ్ సంస్థల ఫౌండర్ చైర్మన్ బరిగెల శివ ఆశీస్సులతో, తాళ్లపెల్లి చిన్న ఎల్లయ్య--రాధా దంపతుల మనవడు, తాళ్లపెల్లి సురేష్--మానస దంపతుల కుమారుడు చిరంజీవి తాళ్లపెల్లి అనిరూద్ పేరుమీదుగా ఈ అన్నదాన మహోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు కార్యక్రమానికి హాజరై గణపతి స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు అన్నప్రసాదాన్ని అందజేశారు. అన్నదానం మహాదానం అనే సాంప్రదాయాన్ని కొనసాగిస్తూ నిర్వహించిన ఈ సేవా కార్యక్రమంలో గ్రామంలోని ప్రజలు, యువత, మహిళలు, చిన్నారులు, పెద్దలు ఉత్సాహంగా పాల్గొన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిర్వాహకులు, కమిటీ సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. స్వచ్ఛంద సేవకులు భక్తులకు అన్నప్రసాదం వడ్డించడంతో పాటు కార్యక్రమం సజావుగా జరిగేలా తమ సేవలను అందించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ గణపతి ఉత్సవాలు భక్తి, ఆధ్యాత్మికతతో పాటు ప్రజల మధ్య ఐక్యత, సోదరభావం, సేవాభావాన్ని పెంపొందించేందుకు దోహదపడతాయని తెలిపారు. భగత్‌సింగ్ నగర్‌లో ప్రతి సంవత్సరం గణపతి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తూ సామాజిక సేవా కార్యక్రమాలకు కూడా ప్రాధాన్యత ఇస్తున్నట్లు పేర్కొన్నారు. గణనాథుని ఆశీస్సులతో ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, శాంతి, సౌభాగ్యం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. చిరంజీవి తాళ్లపెల్లి అనిరూద్ పేరుమీదుగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం పట్ల పలువురు భక్తులు హర్షం వ్యక్తం చేశారు. చిన్న వయస్సు





నుంచే సేవాభావం, దాతృత్వం, సమాజం పట్ల బాధ్యత వంటి విలువలను పెంపొందించే కార్యక్రమాలు ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని పలువురు అభిప్రాయపడ్డారు. అన్నదాన మహోత్సవానికి విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్క భక్తుడికి, స్థానిక ప్రజలకు, కమిటీ సభ్యులకు, యువతకు, మహిళలకు, స్వచ్ఛంద సేవకులకు నిర్వాహకులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు ప్రత్యక్షంగా, పరోక్షంగా సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేశారు. కనగర్తి భగత్‌సింగ్ నగర్‌లో నిర్వహించిన ఈ గణపతి అన్నదాన మహోత్సవం భక్తి, సేవ, దాతృత్వం, సామాజిక ఐక్యతకు ప్రతీకగా నిలిచింది. గణనాథుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖశాంతులతో జీవించాలని నిర్వాహకులు ప్రార్థించారు.

## కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య లోపాయికారీ ఒప్పందం

మొదటిపేజీ తరువాయి
బయటపెట్టవచ్చని బండి సంజయ్ వ్యాఖ్యానించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య లోపాయికారీ ఒప్పందం ఉందని ఆరోపించారు. సీఎం రేవంత్‌రెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దోస్తులని విమర్శించారు. భూదోపిడీ అంశాన్ని అడ్డుపెట్టుకుని ఇరు పార్టీలు టైమ్‌పాస్ రాజకీయాలు చేస్తున్నాయని ఆరోపించారు. ఏఐసీసీకి ఈఎంఐ కట్టేందుకు సీఎం భూదోపిడీ అంశాన్ని అడ్డుపెట్టుకుని బేరసారాలు చేస్తున్నారని బండి సంజయ్ ఆరోపించారు. సిరిసిల్లలో 8 వేల ఎకరాలను బీఆర్ఎస్ కబ్జా చేసిందని చెబుతున్నారని, అయితే అందుకు సంబంధించిన ఆధారాలు ఏమిటని ప్రశ్నించారు. ఆధారాలు చూపిస్తే ఆ భూములను తామే రక్షిస్తామని బండి సంజయ్ అన్నారు.

## తిరుమల లడ్డులో జంతు కొవ్వు లేదని తేల్చేసిన ఈడీ..



**- పవన్ కళ్యాణ్‌పై నెటిజన్ల విమర్శలు!**

**అమరావతి, 17 సెప్టెంబర్ 2026 (జై భీమ్ న్యూస్)**
తిరుమల తిరుపతి దేవస్థానంపవిత్ర శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీకి ఉపయోగించే నెయ్యి నాణ్యత వివాదంపై గత కొంతకాలంగా జరుగుతున్న ప్రచారానికి సంబంధించి కేంద్ర దర్యాప్తు సంస్థల నుంచి అత్యంత కీలకమైన విషయాలు వెలుగులోకి వచ్చాయి. సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్‌ఆధ్వర్యంలో పనిచేస్తున్న ప్రత్యేక దర్యాప్తు బృందం అలాగే ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ సంయుక్తంగా జరిపిన సమగ్ర దర్యాప్తులో టీటీడీ లడ్డూ ప్రసాదాల తయారీకి వాడిన నెయ్యిలో ఎలాంటి జంతు కొవ్వు వాడినట్లు ఆధారాలు లేవని స్పష్టం చేశాయి. అయితే, ఈ విచారణలో నెయ్యి సరఫరాలో కొంత కల్తీ జరిగినట్లు మాత్రం అధికారులు నిర్ధారించారు. పంపిణీ చేసిన నెయ్యిలో కొద్దిపాటి రసాయనాలు వృక్ష ఆధారిత పదార్థాలువంటి కల్తీ పదార్థాలు కలిపినట్లు దర్యాప్తు నివేదికలో వెల్లడైంది. ఇక శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీలో జంతు కొవ్వు కలిసిందంటూ గతంలో ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మరియు కూటమి నాయకులు చేసిన తీవ్ర ఆరోపణలు అవాస్తవమని తేలడంతో, ప్రస్తుతం సోషల్ మీడియాలో వారిపై విమర్శల వర్షం కురుస్తోంది. సిట్ దర్యాప్తులో నెయ్యిలో జంతు కొవ్వు వాడినట్లు ఎలాంటి ఆధారాలు లేవని స్పష్టమవ్వడంతో, కేవలం రాజకీయ లబ్ధి పొందేందుకు, ప్రత్యర్థులపై బురదజల్లే దురుద్దేశంతోనే అత్యంత పవిత్రమైన తిరుమల శ్రీవారిని వివాదాల్లోకి లాగారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. కేవలం రాజకీయ ప్రయోజనాల కోసం దేవుడి పవిత్రతతో చెలగాటమాడి, కోట్లాది మంది హిందూ భక్తుల విశ్వాసాలను, మనోభావాలను తీవ్రంగా దెబ్బతీశారంటూ నెటిజన్లు, సామాజిక వేత్తలు పవన్ కళ్యాణ్ కూటమి నేతల తీరును తప్పుపడుతున్నారు.

# మానవత్వం మరువలేని నేస్తం

మొదటిపేజీ తరువాయి
పట్ల దైవ స్వరూపాన్ని కనపరిచారని గర్వపడ్డారు. కాలం ముందుకు నడుస్తున్న కొద్ది పాలకులలో మార్పులు సంభవిస్తుండగా కొంతమంది రాజకీయ నాయకులు ట్రస్టుల పేరు మీద ప్రజాసేవలను కొనసాగిస్తున్నారని అదేవిధంగా ఏదో రకంగా ప్రజల సేవకు పూర్తిస్థాయిలో సహకరిస్తున్నారని అన్నారు.

**అకిరా జీవితంలో వెలుగును నింపడం ఆనందంగా ఉంది.**
నీట్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన తదనంతరం మంచి ర్యాంకుతో ఎంబిబిఎస్ సీటుకు అర్హత సాధించిన కొండేటి అకిరా తన కుటుంబ స్థాయికి అందనంత ఫీజును చెల్లించలేని స్థితిలో దిగులుపడుతూ మనస్థాపనతో కన్నీటి పర్యంతమైన వేల ఎలాగైనా తన డాక్టర్ విద్యకు ఆటంకాలు సంభవించొద్దని తన బంధు వర్గాలతో సమాచారాన్ని నాకు అందించగా నేరుగా స్పందించిన సందర్భంలో తన కన్నీళ్లను తుడవడమే కాకుండా తనకు కావలసిన నిధులను సమకూర్చడంలో కష్టపడినందుకు ఎంతో ఆనందంగా ఉందని సొంత కుటుంబ సభ్యులకు సహాయపడిన అనుభూతి ఆనందం సంతోషం కలుగుతుందన్నారు. శనివారం కళాశాల డైరెక్టర్ ను కలిసి అకిరా అడ్మిషన్ ప్రక్రియను పూర్తి చేసిన సందర్భంగా కుటుంబ సభ్యుల ఆనందం వెలకట్టలేనిదిగా చూడగలిగినందుకు అదృష్టవంతులంగా భావిస్తున్నామన్నారు.



నా పిలుపుమేరకు అకిరాకు ఆర్థిక సహాయం అందించిన ప్రతి ఒక్కరికి తన వ్యక్తిగతంగా అకిరా కుటుంబ పక్షంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నాను అన్నారు. అకిరా ఉజ్వల భవిష్యత్తుకు సహకరించిన ప్రతి ఒక్కరికి అకిరా తన ఉన్నత విద్యతో ఫలితాన్ని అందించాలని మనస్ఫూర్తిగా కోరుతున్నానన్నారు. అడ్మిషన్ ప్రక్రియ విషయంలో సహకరించిన కళాశాల డైరెక్టర్కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కన్నీటి పర్యాంతం నుండి ఆనందభాష్పాల వరకు మూడు రోజుల వ్యవధిలో ఎంబీబీఎస్ సీటు ప్రక్రియ పూర్తి చేయబడిన విధానం ఒక అద్భుత ప్రస్థానంగా భావిస్తూ సమాజంలో ప్రతి పేద విద్యార్థిని విద్యార్థులకు సహాయార్థం మహనీయులైన దాతలు మంచి మనసును చాటుకోవాలని మనస్ఫూర్తిగా కోరుతున్నాను అన్నారు.

## భూ వ్యవహారాలపై సిట్టింగ్ జడ్జితో
# బహిరంగ విచారణ జరిపించాలి

**- కాంగ్రెస్ నాయకుల డిమాండ్**

**హసన్‌పర్తి, సెప్టెంబర్ 18 (జై భీమ్ న్యూస్)**




కేసీఆర్ కుటుంబ సభ్యులు, వారి బినామీలకు సంబంధించిన భూ వ్యవహారాలపై సిట్టింగ్ జడ్జితో సమగ్రంగా, బహిరంగంగా విచారణ జరిపించాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆదేశాల మేరకు హసన్‌పర్తి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రేణికుంట్ల అశోక్ కుమార్, గ్రేటర్ వరంగల్ 65వ డివిజన్ అధ్యక్షుడు నేదునూరి సునీల్, 66వ డివిజన్ అధ్యక్షుడు గొర్రె కిరణ్ కుమార్, 1వ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు చిర రాము గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోని భూ వ్యవహారాలపై నాయకులు మాట్లాడారు. ఈ సందర్భంగా హసన్‌పర్తి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రేణికుంట్ల అశోక్ కుమార్, ఆత్మకూరు వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ తంగేళ్లపల్లి తిరుపతి, డివిజన్ అధ్యక్షులు గొర్రె కిరణ్ కుమార్, నేదునూరి సునీల్ తదితరులు మాట్లాడుతూ, బీఆర్ఎస్ గత పదేళ్ల పాలనలో కేసీఆర్ కుటుంబ సభ్యులు, వారి అనుచరులు రాష్ట్రవ్యాప్తంగా భూములకు సంబంధించి అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపించారు. ఈ ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపించి వాస్తవాలను ప్రజల ముందుకు తీసుకురావాలని కోరారు. కేసీఆర్, శోభ దంపతులకు 67.5 ఎకరాలు, కేటీఆర్ కుటుంబ సభ్యులకు 123.19 ఎకరాలు, హరీశ్‌రావు, శ్రీనిత పేర్లపై 30.5 ఎకరాలు, ఎమ్మెల్సీ కవిత, అనిల్‌కుమార్‌కు 37.26 ఎకరాలు, జోగినపల్లి సంతోష్‌రావు కుటుంబానికి 79.20 ఎకరాలు, ఎమ్మెల్సీ నవీన్‌రావు, కొండల్‌రావుకు 100.54 ఎకరాల భూములు ఉన్నాయంటూ కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. ఫామ్‌హౌస్‌ల పేరుతో ఎర్రవల్లి, మర్కుక్ పరిసర ప్రాంతాల్లోని అసైన్డ్, చెరువు శిఖం, ప్రభుత్వ భూములకు సంబంధించి కూడా పలు ఆరోపణలు ఉన్నాయని పేర్కొన్నారు. ధరణి పోర్టల్‌ను అడ్డుపెట్టుకుని రైతుల భూముల వివరాల్లో అక్రమ మార్పులు చేశారనే ఆరోపణలపై కూడా సమగ్ర విచారణ జరపాలని నాయకులు డిమాండ్ చేశారు. హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లోని కోకాపేట్, కొల్లూరు, శంషాబాద్ తదితర ప్రాంతాల్లో విలువైన ప్రభుత్వ భూములకు సంబంధించిన లావాదేవీలను పరిశీలించాలని కోరారు. కేసీఆర్ కుటుంబ సభ్యులు, వారి బినామీల పేర్లపై ఉన్న భూములపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని, ధరణి పోర్టల్‌లో జరిగినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న అక్రమ మార్పులను పరిశీలించి బాధిత రైతులకు న్యాయం చేయాలని నాయకులు కోరారు. ప్రభుత్వ భూములను అక్రమంగా ఆక్రమించినట్లు విచారణలో తేలితే చట్టప్రకారం వాటిని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు, ప్రస్తుత సర్పంచులు, వార్డు సభ్యులు, మహిళా నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు, ఎస్సీ, బీసీ, మైనారిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## కిట్స్ వరంగల్‌లో స్మార్ట్ ఇండియా హ్యాకథాన్-2026

**వరంగల్, సెప్టెంబర్ 19 (జై భీమ్ న్యూస్)**

కిట్స్ వరంగల్ క్యాంపస్‌లో స్మార్ట్ ఇండియా హ్యాక థాన్-2026కు సంబంధించి అంతర్గత హ్యాకథాన్‌ను శని వారం నిర్వహించారు. సీఎస్ఈ విభాగం, సెంటర్ ఫర్ ఇన్నోవేషన్, ఇంక్యుబేషన్ అండ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్, ఇన్‌స్టిట్యూషన్స్ ఇన్నోవేషన్ కౌన్సిల్ సంయుక్త ఆధ్వర్యంలో సివిల్ సెమినార్ హాల్‌లో కార్యక్రమం జరిగింది. ఈ సంద ర్భంగా ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోక రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థుల్లో సాంకేతిక నైపుణ్యాలు, సమస్యలను పరిష్కరించే సామర్థ్యాన్ని పెంపొందించేందుకు హ్యాకథా న్‌లు ఉపయోగపడతాయని తెలిపారు. విద్యార్థులు నూతన ఆలోచనలతో సాంకేతిక రంగంలో ముందుకు సాగాలని సూ చించారు. సెంటర్ ఫర్ ఐ స్వేర్ ఆర్ఈ హెడ్ డాక్టర్ రాజ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, రోజువారీ జీవితంలో ఎదురయ్యే సమస్యలకు సాంకేతిక పరిష్కారాలు రూపొం దించేందుకు స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ మంచి వేదిక అని అన్నారు. సీఎస్ఈ విభాగం అధిపతి డాక్టర్ పి. నిరం జన్ మాట్లాడుతూ, విద్యార్థుల్లో ఆవిష్కరణలు, సృజనా త్మకత, వ్యవస్థాపక ఆలోచనా విధానాన్ని పెంపొందిం చడమే హ్యాకథాన్ ఉద్దేశమని తెలిపారు. కిట్స్ వరంగల్ చైర్మన్, మాజీ రాజ్యసభ సభ్యుడు కెప్టెన్ వి. లక్ష్మీకాంత రావు, కోశాధికారి పి. నారాయణరెడ్డి, అదనపు కార్యదర్శి వి. సతీష్ కుమార్, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోక రెడ్డి కార్యక్రమాన్ని విజయవంతం చేసిన అధ్యాపకులు, విద్యా ర్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పి. విజయ్ కుమార్, డాక్టర్ డి. ప్రభాకర చారి, డాక్టర్ ఎన్‌సి. సంతోష్ కుమార్, డాక్టర్ ఆర్. రాజేష్, విద్యార్థి అధ్యక్షుడు టి. విశ్వత్ నారాయణ తదితరులు పాల్గొన్నారు. సుమారు 100 మంది విద్యార్థులు హ్యాకథాన్‌లో పాల్గొని తమ సాంకేతిక ఆలోచనలు, పరిష్కారాలను ప్రదర్శించారు.

## ప్రజావాణి అర్జీలకు మూడంచెల విధానం

**- ముందుగా మండల స్థాయిలోనే సమస్యలను పరిష్కరించుకోవాలి**

**ములుగు, సెప్టెంబర్ 19 (జై భీమ్ న్యూస్)**

ప్రజల సమస్యలను త్వరితగతిన, పారదర్శకంగా పరిష్కరించేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రజావాణి దరఖాస్తుల సమర్పణకు మూడంచెల విధానాన్ని అమలు చేస్తోందని జిల్లా అధికారులు తెలిపారు. ప్రజలు చిన్నచిన్న సమస్యల పరి ష్కారం కోసం దూర ప్రాంతాల నుంచి నేరుగా జిల్లా కలెక్టరే ట్‌కు రావాల్సిన అవసరం లేకుండా ముందుగా స్థానిక స్థాయిలోనే అర్జీలు సమర్పించాలని సూచించారు. ప్రభుత్వ ఉత్త ర్వుల మేరకు ప్రజలు తమ సమస్యలను మొదట మండల స్థాయి ప్రజావాణిలో పరిష్కరించుకో వాలని అధికారులు సూ చించారు. రెవెన్యూ రికార్డులు, రేషన్ కార్డులు, ఆసరా, సా మాజిక పింఛన్లు, తాగునీరు, పారిశుధ్యం, విద్యుత్ తదితర సమస్యలపై ప్రతి సోమ వారం సంబంధిత తహశీల్దార్ లేదా ఎంపీడీవో కార్యాల యంలో నిర్వహించే ప్రజావాణిలో దరఖాస్తు సమర్పిం చాలి. మండల స్థాయిలో నిర్ణీత కాలపరిమితిలో సమస్య పరిష్కారం కాకపోయినా, లేదా అక్కడి నిర్ణయంపై అసం తృప్తి ఉన్నా రెండో దశలో డివిజన్ స్థాయి ప్రజావాణిని ఆశ్రయించవచ్చు. ఇందుకోసం మండల ప్రజావాణిలో పొందిన రసీదు (అక్నాలెడ్జ్‌మెంట్) నంబర్‌తో సంబంధిత ఆర్డీవో లేదా సబ్ కలెక్టర్ కార్యాలయంలో దరఖాస్తు సమ ర్పించాలి. మండల, డివిజన్ స్థాయిల్లో అర్జీలు సమర్పించి నప్పటికీ పరిష్కారం కాని దీర్ఘకాలిక సమస్యలు, అంతర్ శాఖల సమన్వయం అవసరమైన అంశాలు, విధానపర మైన నిర్ణయాలకు సంబంధించిన సమస్యలను మాత్రమే మూడో దశలో జిల్లా స్థాయి ప్రజావాణిలో సమర్పించాలని అధికా రులు తెలిపారు. ప్రతి సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించే జిల్లా స్థాయి ప్రజావాణిని ప్రజలు వినియోగిం చుకోవాలని సూచించారు. స్థానిక స్థాయిలోనే సమస్యలపై క్షేత్రస్థాయి విచారణ త్వరగా పూర్తవుతుందని, తద్వారా ప్రజలకు సమ యం, ప్రయాణ ఖర్చు, శ్రమ ఆదా అవుతాయని అధికారులు పేర్కొన్నారు. ప్రజలు మూడంచెల ప్రజావాణి విధానాన్ని సద్వి నియోగం చేసుకుని తమ సమస్యలను త్వరగా పరిష్కరిం చుకోవాలని కోరారు.

## లైఫ్‌సైన్సెస్ స్టార్టప్‌లపై వాగ్దేవి కళాశాలలో అంతర్జాతీయ సదస్సు

**హన్మకొండ, సెప్టెంబర్ 12 (జై భీమ్ న్యూస్)**




లైఫ్‌సైన్సెస్ రంగంలో స్టార్టప్‌లకు ఉన్న అవకాశాలు, ఎదురవుతున్న సవాళ్లు, నూతన ఆవిష్కరణలపై విద్యార్థులు, పరిశోధకులకు అవగాహన కల్పించే ఉద్దేశంతో హన్మకొండలోని వాగ్దేవి డిగ్రీ అండ్ పీజీ కళాశాల (అటానమస్) మైక్రోబయాలజీ విభాగం ఆధ్వర్యంలో "లైఫ్‌సైన్సెస్‌లో స్టార్టప్‌లు, వ్యాపార భవిష్యత్తు--అవకాశాలు, సవాళ్లు, ఆవిష్కరణలు" అనే అంశంపై ఒకరోజు అంతర్జాతీయ సదస్సును హైబ్రిడ్ విధానంలో విజయవంతంగా నిర్వహించారు. సదస్సు ప్రారంభోత్సవానికి కాకతీయ యూనివర్సిటీ ఎమెరిటస్ ప్రొఫెసర్ ఎస్. రామ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకాగా, ఎంఎస్‌బీఐ అధ్యక్షుడు డాక్టర్ అరవింద్ ఎం. దేశ్‌ముఖ్ కీలక ప్రసంగం చేశారు. ఈ సందర్భంగా లైఫ్‌సైన్సెస్, బయోటెక్నాలజీ రంగాల్లో పరిశోధనలను స్టార్టప్‌లుగా అభివృద్ధి చేసుకునే అవకాశాలు, నూతన ఆవిష్కరణల ప్రాధాన్యత, భవిష్యత్ వ్యాపార అవకాశాలపై నిపుణులు వివరించారు. డాక్టర్ అరవింద్ ఎం. దేశ్‌ముఖ్ మైక్రోబియల్, బయోస్టార్టప్‌లలో ఉన్న అవకాశాలను వివరించగా, యూకేకు చెందిన డాక్టర్ శ్రీనివాస్ రావెళ్ల భారతీయ బయోటెక్ స్టార్టప్‌లు ఎదుర్కొంటున్న సవాళ్లు, వాటిలో ఉన్న అవకాశాలపై ప్రసంగించారు. అమెరికాకు చెందిన డాక్టర్ రాధిక కె. డ్రగ్ డిస్కవరీలో వ్యూహాత్మక ఆవిష్కరణలపై వివరించగా, డాక్టర్ మంజు దేవి ఎస్. స్టార్టప్‌లు, ఆవిష్కరణలు భవిష్యత్తును తీర్చిదిద్దడంలో పోషించే పాత్రను వివరించారు. అనంతరం నిర్వహించిన ముగింపు సమావేశానికి కాకతీయ యూనివర్సిటీకి చెందిన డాక్టర్ శ్రీనివాస్ ముంజం ముఖ్య అతిథిగా హాజరుకాగా, డీన్ డాక్టర్ జి. విక్రమ్ సభాధ్యక్షత వహించారు. కార్యక్రమంలో వాగ్దేవి సంస్థల ఫౌండర్ డాక్టర్ సి.హెచ్. దేవేందర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ సి.హెచ్. వాహిని దేవి, సీఈఓ సి.హెచ్. విశ్వంభర్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి. హరేందర్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ. శేషాచలం, మైక్రోబయాలజీ విభాగాధిపతి, సదస్సు కన్వీనర్ డాక్టర్ జి. చంద్రకళ, కో-కన్వీనర్లు సైదా ఇష్రత్ ఫర్వీన్, డాక్టర్ సారిక కాసర్ల, కె. కరిష్మా తదితర అధ్యాపకులు పాల్గొన్నారు. అంతర్జాతీయ, జాతీయ స్థాయి నిపుణుల ప్రసంగాలు, చర్చల ద్వారా విద్యార్థులు, పరిశోధకులకు లైఫ్‌సైన్సెస్ రంగంలో పరిశోధన, నూతన ఆవిష్కరణలు, ఉపాధి అవకాశాలు, స్టార్టప్‌ల స్థాపనపై విలువైన అవగాహన లభించింది. లైఫ్‌సైన్సెస్ రంగంలో భవిష్యత్ అవకాశాలను అందిపుచ్చుకునే దిశగా ఈ అంతర్జాతీయ సదస్సు విద్యార్థులకు ఎంతో మార్గదర్శకంగా నిలిచింది.

## విద్యార్థుల లెక్కల సామర్థ్యాన్ని పరిశీలించిన కలెక్టర్





**- పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు మెరుగుపర్చేందుకు చర్యలు చేపట్టాలి**

**వరంగల్, సెప్టెంబర్ 19 (జై భీమ్ న్యూస్)**

నల్లబెల్లి మండలంలోని బొల్లోనిపల్లి మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలతో పాటు శనిగారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద శనివారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో విద్యార్థులకు అందుతున్న విద్యాబోధన, వారి అభ్యసనా సామర్థ్యాలు, పాఠశాలల్లోని మౌలిక వసతులు, పారిశుద్ధ్య నిర్వహణ తదితర అంశాలను కలెక్టర్ పరిశీలించారు. పాఠశాల సందర్శనలో భాగంగా విద్యార్థులతో కలెక్టర్ నేరుగా ముచ్చటించి వారి విద్యా ప్రగతిని తెలుసుకున్నారు. ముఖ్యంగా విద్యార్థుల లెక్కల సామర్థ్యాన్ని స్వయంగా పరిశీలించారు. గణితంలోని వివిధ అంశాలపై విద్యార్థులను ప్రశ్నలు అడిగి, సమస్యలను వారు ఏ విధంగా అర్థం చేసుకుని పరిష్కరిస్తున్నారో తెలుసుకున్నారు. పాఠ్యాంశాలపై విద్యార్థులకు ఉన్న అవగాహన, ప్రాథమిక గణిత నైపుణ్యాలను పరిశీలించారు. విద్యార్థుల్లో అభ్యసనా సామర్థ్యాలను మరింత పెంపొందించేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ సూచిం చారు. ప్రతి విద్యార్థి విద్యా స్థాయిని గుర్తించి, వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి వారిని మెరుగైన స్థాయికి తీసుకురావాలని తెలిపారు. పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరిచేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించ డంతో పాటు, పాఠశాలల్లో సౌకర్యవంతమైన, పరిశుభ్రమైన వాతావరణాన్ని కల్పించాలని కలెక్టర్ సూచించారు. పారిశుద్ధ్య నిర్వహణలో ఎలాంటి లోపాలు లేకుండా చర్యలు తీసుకోవాలని, విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపా యాలను అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశిం చారు. కలెక్టర్ ఆకస్మిక తనిఖీ సందర్భంగా నర్సంపేట ఆర్డీవో ఉమారాణి, నల్లబెల్లి తహసీల్దార్ కృష్ణతో పాటు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థులకు నేడు ఉచిత మాక్ టెస్ట్

**వరంగల్, సెప్టెంబర్ 19 (జై భీమ్ న్యూస్)**




ఎస్ఐ, కానిస్టేబుల్ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు ఉపయోగపడేలా కాకతీయ విశ్వవిద్యాలయం లో ఆదివారం ఉచిత మాక్ టెస్ట్ నిర్వహించనున్నట్లు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ స్టడీస్ సెంటర్ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ పుల్లా శ్రీనివాస్ తెలిపారు. కాకతీయ విశ్వవిద్యాలయ పరి ధిలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ స్టడీస్ సెంటర్ సౌజన్యంతో, విష్ణు ఐఏఎస్ అకాడమీ సహకారంతో ఈ ఉచిత మాక్ టెస్ట్‌ను నిర్వహిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. సెప్టెం బర్ 20వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పరీక్ష కొనసాగనుంది. కాకతీయ విశ్వవి ద్యాలయం డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్ బిల్డింగ్‌లోని కౌన్సిలింగ్ హాల్‌ను పరీక్ష కేంద్రంగా ఏర్పాటు చేశా రు. ఇప్పటికే ముందస్తుగా రిజిస్ట్రేషన్ చేసుకున్న అభ్యర్థులం దరూ తప్పనిసరిగా మాక్ టెస్ట్‌కు హాజరుకావాలని డాక్టర్ పుల్లా శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. నమూనా పరీక్ష రాయడం ద్వారా అభ్యర్థులకు అ సలు పరీక్షా విధానంపై స్పష్టమైన అవగా హన ఏర్పడటంతో పాటు, పరీక్ష సమయ ంలో సమయపాలన, ప్రశ్నలను వేగంగా పరిష్కరించే సామర్థ్యం మెరుగుపడుతుందని ఆయన తెలిపారు. ఎస్ఐ, కానిస్టేబుల్ ఉద్యోగాల కోసం సన్నద్ధమవుతున్న అభ్యర్థులు ఈ ఉచిత మాక్ టెస్ట్ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ పుల్లా శ్రీనివాస్ కోరారు.



## కబ్జా ఆరోపణలపై కాట్రపల్లి సర్పంచ్‌పై చర్యలు తీసుకోవాలి

**- ఎంసీపీఐ(యు) రాష్ట్ర కమిటీ సభ్యుడు గడ్డం నాగార్జున**

**కేసముద్రం, సెప్టెంబర్ 19 (జై భీమ్ న్యూస్)**

మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం కాట్రపల్లి గ్రామ సర్పంచ్ ఎదురబోయిన సూరయ్యపై వచ్చిన భూకబ్జా ఆరోపణలపై ప్రభుత్వం విచారణ జరిపి, తప్పు నిర్ధారణ అయితే కఠిన చర్యలు తీసుకోవాలని ఎంసీపీఐ(యు) రాష్ట్ర కమిటీ సభ్యుడు గడ్డం నాగార్జున డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళా సంఘానికి సంబంధించిన రుణం చెల్లించలేదనే కారణంతో ఏగ్యపు రాంబాబు కుటుంబాన్ని సంప్రదించకుండా, వారి కుటుంబానికి సంబంధించిన భూమిలోని పాత ఇంటి గోడలను డోజర్‌తో తొలగించి స్థలాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఆరోపించారు. ఈ వ్యవహారంలో సర్పంచ్ తన అధికారాన్ని దుర్వినియోగం చేశారని ఆయన విమర్శించారు. సదరు భూమి ఏగ్యపు వీరస్వామికి చెందిన ఉమ్మడి కుటుంబ ఆస్తి అని, రాంబాబుకు ఆ భూమిపై ఎలాంటి వాటా లేదని సర్పంచ్ కుటుంబ సభ్యులు చెబుతున్నారని నాగార్జున పేర్కొన్నారు. రుణం బకాయి ఉంటే సంబంధిత కుటుంబాన్ని పిలిపించి మాట్లాడి, రుణం చెల్లించేలా చర్యలు తీసుకోవాల్సింది పోయి భూమిని కబ్జా చేయడం సరికాదన్నారు. సర్పంచ్ ఎదురబోయిన సూరయ్య, ఆయన భార్య ఎదురబోయిన రాణిపై వచ్చిన ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి, భూమిని బాధిత కుటుంబానికి తిరిగి అప్పగించి న్యాయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఆరోపణలు నిజమని తేలితే సర్పంచ్‌పై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి న్యాయం జరగకపోతే ఎంసీపీఐ(యు) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని గడ్డం నాగార్జున ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## ఎంపీ ల్యాడ్స్ పనులను త్వరగా పూర్తి చేయాలి



**హన్మకొండ, 19 సెప్టెంబర్ 2026 (జై భీమ్ న్యూస్)**

ఎంపీ స్థానిక ప్రాంత అభివృద్ధి పథకం (ఎంపీ ల్యాడ్స్) నిధులతో హనుమకొండ జిల్లాలో చేపట్టిన వివిధ అభివృద్ధి ప నులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని కలెక్టర్ ఛాంబర్‌లో శని వారం ఎంపీ ల్యాడ్స్ నిధులతో చేపట్టిన అభివృద్ధి పనుల పురోగ తిపై వివిధ శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ రాజ్, ఆర్అండ్‌బీ, మిషన్ భగీరథ, టీజీఐడీసీ తదితర శాఖల పరిధిలో జరుగుతున్న పనుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ, ఎంపీ ల్యాడ్స్ నిధులతో చేపట్టిన పనుల్లో ఇప్పటికే పురోగతిలో ఉన్న వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. మిగిలిన అభివృద్ధి పనులను కూడా వేగంగా చేపట్టి నిర్ణీత సమయంలో పూర్తి చేసేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. పనుల అమలులో ఏవైనా సమస్యలు లేదా ఇబ్బందులు ఉంటే వాటిని వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు. అభివృద్ధి పనుల నాణ్యత విషయంలో రాజీ పడకుండా, నిధులు సక్రమంగా వినియోగి ంచేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఎంపీ ల్యాడ్స్ అభివృద్ధి పనుల పురోగతిపై వారం రోజుల్లో మరోసారి సమీక్ష నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. అప్పటికి పనుల్లో స్పష్టమైన పురోగతి కనిపించేలా సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. సమావేశంలో ముఖ్య ప్రణాళిక అధికారి సత్యనారాయణ రెడ్డి, ఆర్అండ్‌బీ ఈఈ దేవిక చౌహాన్, మిషన్ భగీరథ ఇం ట్రా ఈఈ గాయత్రి, పంచాయతీరాజ్ ఈఈ రాజగోపాల్ రా వు, డీఈలు శ్రీనివాసరావు, శిరీష, యుగంధర్, రామ్‌దేవ్, కన్సల్టెంట్ టెక్నికల్ నరేందర్ రెడ్డి, టీజీఐడీసీ ఏఈ ఎండీ. అజీజ్ ఖాన్, పంచాయతీరాజ్ ఏఈలు, పాల్గొన్నారు.

జై భీమ్
తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా
Jai Bheem TV STRUGGLE FOR JUSTICE
సామాన్యుడి ఆయుధంగా
ఆదివారం 20- 09- 2026
www.jaibheemtv.com




## రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య,
# కంటి పరీక్షల శిబిరం

**హన్మకొండ, సెప్టెంబర్ 19 (జై భీమ్ న్యూస్)**
రోటరీ క్లబ్ హనుమకొండ, శ్రీ గజానన మందిరం సంయుక్త ఆధ్వర్యంలో అడ్వకేట్ కాలనీలో నిర్వహించిన ఉచిత రక్తదాన, వైద్య, కంటి పరీక్షల శిబిరానికి విశేష స్పందన లభించింది. శనివారం అడ్వకేట్ కాలనీ రోడ్ నంబర్ 3లోని శ్రీ గజానన మందిరం ప్రాంగణంలో నిర్వహించిన ఈ శిబిరంలో సుమారు 100 యూనిట్ల రక్తాన్ని సేకరించారు. యువత, స్థానికులు, రోటరీ క్లబ్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఉదయం 10 గంటల నుంచి కొనసాగిన రక్తదాన శిబిరంలో సేకరించిన రక్తాన్ని ఎంజీఎం ఆసుపత్రి బ్లడ్ బ్యాంక్‌కు అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో రక్తం అవసరమైన వారికి ఈ రక్తం ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ప్రజల్లో రక్తదానంపై అవగాహన పెంపొందించడంతో పాటు సేవా భావాన్ని ప్రోత్సహించడమే కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. అదేవిధంగా శిబిరంలో ఉచిత వైద్య, కంటి పరీక్షలు నిర్వహించారు. డాక్టర్ చక్రి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యుల ఆధ్వర్యంలో సాధారణ వైద్య పరీక్షలు, కాకతీయ ఐ హాస్పిటల్ వైద్యుల ఆధ్వర్యంలో కంటి పరీక్షలు నిర్వహించారు. పలువురు స్థానికులు వైద్య, కంటి పరీక్షలు చేయించుకుని సేవలను సద్వినియోగం చేసుకున్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ అత్యవసర సమయంలో ప్రాణాలను కాపాడేందుకు రక్తదానం ఎంతో ఉపయోగపడుతుందని, ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని కోరారు. ఆరోగ్య పరిరక్షణతో పాటు రక్తదానంపై ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి భవిష్యత్‌లోనూ ఇలాంటి సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని తెలిపారు. మన రక్తదానం -- మరొకరి ప్రాణదానం అనే సందేశంతో నిర్వహించిన ఈ శిబిరంలో రోటరీ క్లబ్ సభ్యులు, శ్రీ గజానన మందిరం నిర్వాహకులు, వైద్యులు, యువత, స్థానికులు పాల్గొన్నారు. కార్యక్రమానికి విశేష స్పందన లభించడంతో నిర్వాహకులు సంతృప్తి వ్యక్తం చేశారు.

## మనసు తత్వాన్ని ఏ విధంగా
# తెలుసుకోవాలి

**కాజీపెట, సెప్టెంబర్ 19 (జై భీమ్ న్యూస్)**
ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల కాజీపేట నం దు19/9/2026 ఉదయం నుండి మధ్యాహ్నం వరకు ప్రముఖ కౌన్సిలింగ్ సైకాలజిస్ట్ తెలంగాణ సైకాలజిస్ట్ల అసోసియేషన్ హన్మకొండ జిల్లా అధ్యక్షురాలు జి శ్రీవిద్య విద్యార్థులలో సృజనాత్మకతను వెలికితీస్తూ వారి ద్వారానే మనసు అంటే ఏంటి అది ఎలా చెప్తే వింటుంది మన మనసును ఏ విధంగా కంట్రోల్ చేసుకోవాలి వివిధ మానసిక రుగ్మతలకు కేంద్ర బిందువు మనసేనని మంచి మంచి భావాలను ఏ విధంగా అవలంబించాలి ఇలాంటి మానసిక శక్తి పెంచుకోవాలి అంత తదితర విషయాలను తెలియజేస్తూ ప్రతి ఒక్క విద్యార్థితో మాట్లాడుతూ మేధో మధనం జరిగింది.సక్సెస్ జీవితంలో సాధించాలి అంటే సమయాన్ని ఏ విధంగా ఉపయోగించి ముందుకు వెళ్లాలి నీలో నీవు అనేటువంటి భావనని ఎలా పెంచుకోవాలి పూర్తి ఆక్టివిటీ తో వివరించడం జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానాధ్యాపకులు, పాఠశాల ఉపాధ్యాయులు, తొమ్మిదవ తరగతి, పదవ తరగతి విద్యార్థులు పాల్గొన్నారు

## కంతాత్మకూర్ వాగు మాటు వద్ద మైనింగ్
# అనుమతులు రద్దు చేయాలి

**-ప్రజల జీవనాధారాలను, ప్రకృతి వనరులను కాపాడాలి: డా. పగడాల కాళీ ప్రసాద్ రావు**

**నడికూడ, సెప్టెంబర్ 19 (జై భీమ్ న్యూస్)**
కంటాత్మకూర్ వాగు మాటు వద్ద మైనింగ్‌కు ఇచ్చిన అనుమతులను వెంటనే రద్దు చేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, పరకాల నియోజకవర్గం కాంటెస్టెడ్ ఎమ్మెల్యే డా. పగడాల కాళీ ప్రసాద్ రావు డిమాండ్ చేశారు. నడికూడ మండల బీజేపీ అధ్యక్షులు ఎరుకల దివాకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన పర్యవేక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని కంటాత్మకూర్ వాగు మాటు ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా శిథిలావస్థలో ఉన్న పురాతన మాడెలయ్య గణపతి, శివాలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డా. పగడాల కాళీ ప్రసాద్ రావు మాట్లాడుతూ, కంటాత్మకూర్ వాగు మాటు చుట్టుపక్కల ప్రాంత ప్రజల జీవనాధారంతో ముడిపడి ఉన్న ముఖ్యమైన సహజ వనరని పేర్కొన్నారు. మైనింగ్ కార్యక లాపాల వల్ల ఈ ప్రాంతంలోని సహజ వనరులు, వ్యవసాయం, నీటి వనరులు, స్థానిక ఉపాధిపై ప్రభావం పడే అవకాశం ఉందని తెలిపారు. మాటు వద్ద ఉన్న గుట్ట గ్రామానికి

రక్షణగా ఉండటంతో పాటు స్థానిక ప్రకృతి సమతుల్యతను కాపాడటంలో కీలకంగా ఉం దన్నారు. ఈ ప్రాంతంపై సుమారు ఐదు గ్రా మాల రైతులు వ్యవసాయ అవసరాల కోసం ఆధారపడుతున్నారని పేర్కొన్నారు. మాటు చుట్టూ ఉన్న తాటి వనం గీత కార్మికులకు జీవనాధారంగా ఉందని, అలాగే స్థానిక ముదిరాజ్ కుటుంబాలకు కూడా ఈ ప్రాంతం ఉపాధి అవకాశాలను అందిస్తోందని తెలిపారు. మైనింగ్ కార్యకలాపాలు ప్రారంభమైతే గుట్ట, నీటి వనరులు, తాటి వనం, వ్యవసాయ భూములు, రైతులు, గీత కార్మికు లు, ముదిరాజ్ కుటుంబాల జీవనోపాధిపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని డా. పగడాల కాళీ ప్రసాద్ రావు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజల జీవనాధారాలను దృష్టిలో ఉంచుకుని కంటాత్మకూర్ వాగు మాటు వద్ద మైనింగ్‌కు ఇచ్చిన అనుమతు లను వెంటనే రద్దు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గుట్ట, మాటు, తాటి వనం, నీటి వనరులు, వ్యవసాయం, స్థానిక ప్రజల జీవనోపాధులను పరిరక్షించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల బీజేవైఎం జిల్లా అధ్యక్షులు పున్నం వేణు, జేఏసీ చైర్మన్ రేకుల సతీష్, గునిపర్తి సర్పంచ్ కరుణాకర్, మదన్నపేట సర్పంచ్ రమేష్, శనిగరం సర్పంచ్ రాజ్ కుమార్, మండల ప్రధాన కార్యదర్శులు తిపరపు సుధీర్, దండు సురేష్, ఎస్సీ జిల్లా ఉపాధ్యక్షులు మేకల నరే ష్, తాళ్లపెల్లి హరికృష్ణ, బీజేపీ జిల్లా, మం డల నాయకులు, బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు గుడికందుల శివ, మాజీ సర్పంచ్ శివకుమార్, మండల ఉపాధ్యక్షులు బండ్ల వే ణు, బూత్ అధ్యక్షులు కృష్ణమూర్తి గౌడ్, పోరె డ్డి ప్రదీప్ రెడ్డి, కందుల రవి వర్మ, బోసు రాజేష్, గోల్కొండ నిఖిల్ తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో రైతులు, గౌడ, ముదిరాజ్ కులస్తులు పాల్గొన్నారు. ప్రజల జీవనాధారాలను కాపాడాలి -- కంటాత్మకూర్ వాగు మాటు వద్ద మైనింగ్ అనుమతులు రద్దు చేయాలి అని ఈ సందర్భంగా నాయకులు డిమాండ్ చేశారు.






## రూ.14 వేల లంచం తీసుకుంటూ
# ఏసీబీకి చిక్కిన ఎస్టీ హాస్టల్ వార్డెన్

**- కుక్ జీతం చేయడానికి లంచం డిమాండ్ చేసినట్లు ఆరోపణలు**
**- ఏసీబీ డీఎస్పీ వై. రమేష్ ఆధ్వర్యంలో దాడి**

**హైద్రాబాద్, సెప్టెంబర్ 19 (జై భీమ్ న్యూస్)**
కుక్ జీతం బిల్లు చేయడానికి రూ.14 వేల లంచం తీసుకుంటూ ఎస్టీ బాయ్స్ హాస్టల్ వార్డెన్ ఏసీబీ అధికారులకు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం సత్యనారాయణపురంలోని ఎస్టీ హాస్టల్‌లో ఈ ఘటన చోటుచేసుకుంది. హాస్టల్‌లో వర్కర్‌గా (కుక్) పనిచేస్తున్న వ్యక్తి జీతం బిల్లు చేయడానికి వార్డెన్ భూక్యా వాల్ సింహ లంచం డిమాండ్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. లంచం ఇవ్వడం ఇష్టంలేని కుక్ ఏసీబీ అధికారులను ఆశ్రయించడంతో అధికారులు ఫిర్యాదును స్వీకరించి చర్యలకు సిద్ధమయ్యారు. ఈ క్రమంలో ఏసీబీ డీఎస్పీ వై. రమేష్ ఆధ్వర్యంలో అధికారులు దాడి నిర్వహించి, వార్డెన్ రూ.14 వేల లంచం స్వీకరిస్తున్న సమయంలో రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నట్లు సమాచారం. అనంతరం లంచం మొత్తాన్ని స్వాధీనం చేసుకుని నిందితుడిపై




కేసు నమోదు చేసి తదుపరి చట్టపరమైన చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. మారుమూల ప్రాంతాల నుంచి కూడా అవినీతికి సంబంధించిన ఫిర్యాదులు అందుతున్నాయని, వాటిపై ఏసీబీ అధికారులు స్పందిస్తూ దాడులు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. డీఎస్పీ వై. రమేష్ ఆధ్వర్యంలో అధికారులు చేపడుతున్న చర్యలతో లంచం డిమాండ్ చేస్తున్న అధికారుల్లో ఆందోళన నెలకొంటోంది.



# ఆపదలో ఉన్న వారికి ఆర్థిక భరోసా

**- ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రూ.5 లక్షల విలువైన ఎల్ఓసి చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**

**వరంగల్, సెప్టెంబర్ 19 (జై భీమ్ న్యూస్)**
ఆపదలో ఉన్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి శ్రీ కేఆర్ నాగరాజు అన్నారు. వైద్య చికిత్స కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి (ఎల్ఓసి) ద్వారా మంజూరైన ఆర్థిక సహాయాన్ని లబ్ధిదారులకు అందజేశారు. హైదరాబా ద్‌లోని ఎమ్మెల్యే నివాసంలో నిర్వహించిన కార్యక్రమంలో ఐన వోలు మండలం కక్కిరాలపల్లి గ్రామానికి చెందిన తంజీలకు రూ. 2.50 లక్షలు, హసన్‌పర్తి మండలం మడిపల్లి గ్రామానికి చెందిన బండి మంజులకు రూ. 2.50 లక్షలు విలువైన ఎల్ఓసి చెక్కులను ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అందజేశారు. మొత్తం రూ. 5 లక్షల విలువైన ఆర్థిక సహాయాన్ని లబ్ధిదారులకు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాటాడుతూ, అనారోగ్యంతో బాధపడుతున్న పేద, మధ్యతరగతి కు టుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తోందన్నారు. వైద్య చికిత్స కోసం అ య్యే ఖర్చుల భారాన్ని తగ్గించేందుకు ప్రభుత్వం అర్హులైన వారి కి సహాయం అందిస్తుందని తెలిపారు. ప్రజలకు అవసరమైన సమయంలో ప్రభుత్వం అండగా నిలవడమే లక్ష్యంగా పనిచే స్తోందని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని, వర్ధన్నపేట నియోజకవర్గంలోని అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో చిర్ర విజయ్, శ్రీరాములు, తిరుపతి, మహేం దర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మోహినీ అవతారంలో శ్రీవారు.. రాత్రి వైభవంగా గరుడ వాహన సేవ



**తిరుమల, సెప్టెంబర్ 19 (జై భీమ్ న్యూస్)**
తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామివారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో ఐదవ రోజు అత్యంత ప్రాముఖ్యత కలిగిన ఘట్టం చోటుచేసుకుంది. ఉదయం శ్రీవారు జగన్మోహిని అవతారంలో పల్లకిపై భక్తులకు దర్శనమిచ్చారు. రాత్రి బ్రహ్మోత్సవాల్లో ప్రధాన ఆకర్షణగా నిలిచే గరుడ వాహన సేవ అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు. గరుడసేవను తిలకించేందుకు దేశం నలుమూలల నుంచి భారీ సంఖ్యలో భక్తులు తిరుమలకు చేరుకోవడంతో మాడ వీధులు భక్తజన సందోహంతో కిక్కిరిసిపోయాయి. చతుర్మాడ వీధుల్లో ఏర్పాటు చేసిన గ్యాలరీల్లో ఇప్పటికే 70 శాతానికి పైగా భక్తులు చేరుకున్నారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని టీటీడీ అధికారులు ఔటర్ క్యూ లైన్లతో పాటు మాడ వీధుల గ్యాలరీల్లోకి భక్తులు సులభంగా చేరుకునేలా ప్రత్యేక ప్రవేశ మార్గాలను ఏర్పాటు చేశారు. భక్తులకు అవసరమైన సమాచారం అందించేందుకు డిజిటల్ సూచికలను కూడా ఏర్పాటు చేశారు.

గంటల తరబడి గ్యాలరీల్లో వేచి ఉండే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా టీటీడీ విస్తృత ఏర్పాట్లు చేపట్టింది. గ్యాలరీల్లో ఉన్న భక్తుల కు శ్రీవారి సేవకుల ద్వారా నిరంతరా యంగా పాలు, సురక్షిత తాగునీరు, అల్పా హారం, అన్నప్రసాదాలను అందిస్తున్నారు. అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు గ్యాలరీల వద్ద ప్రథమ చికిత్స కేంద్రాలతో పాటు వైద్య బృందాలు, అంబులెన్స్‌లను సిద్ధ ంగా ఉంచారు. మరోవైపు గరుడసేవ సంద ర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటన లు చోటుచేసుకోకుండా టీటీడీ విజిలెన్స్ విభాగం, జిల్లా పోలీసులు సంయుక్తంగా పటిష్ట భద్రతా చర్యలు చేపట్టారు. మాడ వీధుల్లో తోపులాటలు జరగకుండా సీసీటీవీల ద్వారా నిరంతరం నిఘా ఏర్పాటు చేశారు. సివిల్ విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ ఆఫీసర్ (సీవీ అండ్ ఎస్ఓ) సునీల్ కుమార్ క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ భద్రతా ఏర్పాట్లను ఎప్పటికప్పుడు స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. భారీగా తరలివచ్చిన భక్తులతో తిరుమలలో ఆధ్యాత్మిక సందడి నెలకొంది. శ్రీవారి గరుడసేవను కనులారా వీక్షించేందుకు వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా టీటీడీ అధికారులు, సిబ్బంది, శ్రీవారి సేవకులు సమన్వయంతో సేవలందిస్తున్నారు.

# సీతంపేట గ్రామానికి చేరాలు మృతి తీరని లోటు

- గ్రామ అభివృద్ధికి, ప్రజాసేవకు అంకితమైన నాయకుడిగా గుర్తింపు

**హసన్‌పర్తి, సెప్టెంబర్ 19 (జై భీమ్ న్యూస్)**

హనుమకొండ జిల్లా హసన్‌పర్తి మండలం సీతంపేట గ్రామ మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నద్దునూరి చేరా లు అనారోగ్యంతో బాధపడుతూ శనివారం మధ్యాహ్నం మృతి చెందారు. ఆయన మృతి వార్త తెలుసుకున్న సీతంపేట గ్రామ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. ఆయన మృతిపట్ల పలువురు సంతాపం వ్యక్తం చేస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. నద్దునూరి చేరాలు సీతంపేట గ్రామ సర్పంచ్‌గా పనిచేసిన సమయంలో గ్రామ అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం తనవంతు కృషి చేశారు. గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారం కోసం సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడం తో పాటు, ప్రజలకు అవసరమైన సమయం లో అండగా నిలిచేవారని గ్రామస్తులు గుర్తుచేసుకుంటున్నారు. సర్పంచ్‌గా ఉన్న సమయంలో గ్రామ అభివృద్ధి కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ ప్రజలతో మమేకమై పనిచేశారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడిగా నద్దునూరి చేరాలు పార్టీ కార్య క్రమాల్లో చురుకైన పాత్ర పోషించారు. ప్రజ లకు అవసరమైన సమయంలో తనవంతు సహాయ సహకారాలు అందిస్తూ, పేదలు, సామాన్య ప్రజలకు అండగా నిలిచారని ఆయనతో సన్నిహితంగా ఉన్నవారు తెలిపారు. రాజకీయాలకు అతీతంగా గ్రామ ప్రజలతో సత్సంబంధాలు కొనసాగిస్తూ, ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరించే స్వభావం ఆయనకు ఉండేదని పేర్కొన్నారు. మంచికి మారుపేరు, ప్రేమపూర్వకమైన మనస్తత్వం, సేవాభావం కలిగిన వ్యక్తిగా నద్దునూరి చేరాలకు సీతంపేట గ్రామంలో మంచి గుర్తింపు ఉంది. ఎవరైనా సమస్యతో తనను సంప్రదించినప్పుడు తనకు చేతనైన సహాయం చేయడానికి ముందుండేవారని పలువురు గుర్తుచేసుకున్నారు. గ్రామ ప్రజల తో స్నేహపూర్వకంగా మెలుగుతూ,



ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరించే ఆయన తీరు ప్రజల మనసుల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకుంది. గ్రామ సర్పంచ్‌గా పనిచేసిన కాలంలో ప్రజలకు అందుబాటు లో ఉంటూ గ్రామ అవసరాలు, ప్రజా సమస్యలపై స్పందించేవారని గ్రామస్తులు తెలిపారు. గ్రామ అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజలను భాగస్వామ్యం చేస్తూ, అందరితో కలిసి పనిచేయడానికి ఆయన ఎప్పుడూ ముందుండేవారని గుర్తుచేశారు. ఆయన సేవా దృక్పథం, సౌమ్య స్వభావం కారణం గా గ్రామంలోని వివిధ వర్గాల ప్రజలతో ఆయనకు సన్నిహిత సంబంధాలు ఏర్పడ్డాయని పేర్కొన్నారు. నద్దునూరి చేరాలు మృతి సీతంపేట గ్రామానికి తీరని లోటని గ్రామ స్తులు పేర్కొన్నారు. గ్రామానికి సేవలందిం చిన మాజీ సర్పంచ్‌గా, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడిగా ఆయన చేసిన సేవ లను ప్రజలు స్మరించుకున్నారు. ఆయనతో తమకు ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకుం టూ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన మృతిపట్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, వివిధ వర్గాల ప్రజలు సంతాపం వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని ఆకాంక్షిస్తూ, నద్దునూరి చేరాలు ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. నద్దునూరి చేరాలు మృతి వార్తతో సీతంపేట గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ప్రజాసేవలో ఆయన చేసిన కృషిని, గ్రామ ప్రజలతో ఆయనకు ఉన్న అనుబంధాన్ని పలువురు గుర్తుచేసుకుంటూ కన్నీటి పర్యంతమయ్యారు. ఆయన సేవలను గ్రామ ప్రజలు ఎప్పటికీ గుర్తుంచుకుంటారని పేర్కొన్నారు.



## విద్యార్థుల్లో సేవాభావం, నాయకత్వ లక్షణాల పెంపే ఎన్‌ఎస్‌ఎస్ లక్ష్యం

- ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్ డా. ఈసం నారాయణ

**వరంగల్, సెప్టెంబర్ 19 (జై భీమ్ న్యూస్)**

విద్యార్థుల్లో సేవాభావం, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, సామాజిక బాధ్యతను పెంపొందించడమే జాతీయ సేవా పథకం (ఎన్‌ఎస్‌ఎస్) ప్రధాన లక్ష్యమని కాకతీయ విశ్వవిద్యాలయ ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్ డా. ఈసం నారాయణ తెలిపారు. లాల్ బహదూర్ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో కాకతీయ విశ్వవిద్యాలయంలో నిర్వహిస్తున్న ఏడు రోజుల ప్రత్యేక శిబిరాన్ని ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా డా. ఈసం నారాయణ మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ చురుకుగా పాల్గొనాలని సూచించారు. పరిసరాల పరిశుభ్రత, సామాజిక చైతన్యం, శ్రమదానం వంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో సేవా దృక్పథంతో పాటు నాయకత్వ లక్షణాలు అభివృద్ధి చెందుతాయని పేర్కొన్నారు. ఎన్‌ఎస్‌ఎస్ శిబిరాల ద్వారా విద్యార్థులకు సమాజాన్ని దగ్గరగా అర్థం చేసుకునే అవకాశం లభిస్తుందని తెలిపారు. ప్రజలతో కలిసి పనిచేయడం, స్థానిక సమస్యలను పరిశీలించడం, ప్రజలతో స్నేహపూర్వకంగా మెలగడం, సమయపాలన పాటించడం వంటి సామాజిక నైపుణ్యాలు పెంపొందుతాయని అన్నారు. విద్యార్థులు సమాజం పట్ల తమ బాధ్యతను గుర్తించి సేవా కార్యక్రమాల్లో అంకితభావంతో పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఏడు రోజులపాటు జరిగే ప్రత్యేక శిబిరంలో వివిధ సామాజిక సేవా కార్యక్రమాలు, అవగాహన కార్యక్రమాలు, పరిశుభ్రత కార్యక్రమాలు, శ్రమదానం తదితర కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో లాల్ బహదూర్ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డా. ఎ. రఘు వెంకటరెడ్డి, మల్లగాని శ్రీనివాస్‌తో పాటు ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## కిట్స్ జంక్షన్ అభివృద్ధికి వేగం పెంచాలి

- జీడబ్ల్యూఎంసీ కమిషనర్ టీ. వెంకన్న

**హసన్‌పర్తి, సెప్టెంబర్ 19 (జై భీమ్ న్యూస్)**

హనుమకొండలోని కరీంనగర్ ప్రధాన రహదారిపై ఉన్న కిట్స్ కాలేజ్ జంక్షన్ అభివృద్ధి పనులను వేగవంతం చేసి, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని గ్రేటర్ వరంగల్ మున్సి పల్ కార్పొరేషన్ (జీడబ్ల్యూఎంసీ) కమిషనర్ టీ. వెంకన్న అధి కారులను ఆదేశించారు. శనివారం కిట్స్ కాలేజ్ జంక్షన్‌ను కమిషనర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. జంక్షన్ అభివృద్ధికి చేపట్టాల్సిన పనులు, అందుబాటులో ఉన్న స్థలం, ట్రాఫిక్ రద్దీ తదితర అంశాలను పరిశీలించి ఇంజినీరింగ్ అధికారులతో సమీక్షించారు. జంక్షన్ వద్ద పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీని దృష్టిలో ఉంచుకుని రోడ్డు విస్తరణ పనులతో పాటు ఫుట్‌పాత్‌లు, సెంట్రల్ ఐలాండ్‌లు, డ్రైనేజీ వ్యవస్థ, రోడ్డు అభివృద్ధి, జంక్షన్ సుందరీకరణ వంటి పనులను సమగ్రంగా చేపట్టాలని కమిష నర్ సూచించారు. వాహనదారులు, పాదచారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అభివృద్ధి పనులను ప్రణాళికాబద్ధంగా నిర్వహించాలని తెలిపారు. అభివృద్ధి పనులకు సంబంధించి టెండర్ ప్రక్రియ పూర్తయినందున ఎలాంటి జాప్యం లేకుండా పనులను ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. పను ల్లో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటిస్తూ, నిర్దేశిత గడువులోగా పనులను పూర్తి చేయాలని స్పష్టం చేశారు. కిట్స్ కాలేజ్ జంక్షన్ అభివృద్ధి పూర్తయితే ట్రాఫిక్ నిర్వహణ మరింత మెరుగుపడటంతో పాటు పాదచారులకు మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని కమిషనర్ పేర్కొన్నారు. అదే విధంగా జంక్షన్‌కు సుందరమైన రూపాన్ని తీసుకురావడంతో పా టు పరిసర ప్రాంత అభివృద్ధికి దోహదపడేలా పనులు చేపట్టాలని సూచించారు. కమిషనర్ పరిశీలనలో సూపరింటెండెంట్ ఇంజినీర్ రాజ్ కుమార్, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ రవి కుమార్ తదితర ఇంజినీరింగ్ అధికారులు పాల్గొన్నారు.


## టి.బి. రహిత వరంగల్ సాధనకు సమన్వయంతో పనిచేయాలి

- కలెక్టర్ డా. సత్య శారద

**వరంగల్, సెప్టెంబర్ 19 (జై భీమ్ న్యూస్)**

టి.బి. ముక్త భారత్ అభియాన్‌లో భాగంగా వరంగల్ జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ డా. సత్య శారద ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో క్షయ వ్యాధి నియంత్రణకు చేపట్టాల్సిన చర్యలు, టి.బి. స్క్రీనింగ్, ప్రజల్లో అవగాహన కల్పించే కార్యక్రమాలపై అధికారులతో సమీక్షించారు. జిల్లాలోని మండల ప్రత్యేక అధికారులు తమ పరిధిలో టి.బి. ముక్త భారత్ అభియాన్ కమిటీలను ఏర్పాటు చేసి, టి.బి. స్క్రీనింగ్ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. క్షయ వ్యాధి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని అన్నారు. ఆరోగ్య శాఖతో సమన్వయం చేసుకుని గ్రామాల్లో నిక్షయ్ శిబిర్‌లు, టి.బి. స్క్రీనింగ్ శిబిరాలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. జిల్లా స్థాయి నుంచి జెడ్‌పీ సీఈఓ ద్వారా మండల ప్రత్యేక అధికారులకు అవసరమైన సూచనలు, మార్గదర్శకాలు అందించాలని తెలిపారు. ఎన్‌సీసీ కమాండర్లు తమ ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమాలు, క్యాంపెయిన్లలో టి.బి. నివారణ, నియంత్రణ అంశాలను చేర్చి ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని సూచించారు. వివిధ ప్రభుత్వ శాఖలు ఆరోగ్య శాఖతో సమన్వయం చేసుకుని స్క్రీనింగ్ శిబిరాలు, అవగాహన కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించాలని అన్నారు. ప్రజల్లో పోషణ, వ్యాధి నిరోధకత, పరిశుభ్రత, దగ్గు సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, టి.బి. లక్షణాలు, నివారణ చర్యలపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని కలెక్టర్ తెలిపారు. రోగ నిరోధక శక్తి తగ్గిన వ్యక్తుల్లో టి.బి. వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉండే నేపథ్యంలో అలాంటి వారికి ప్రత్యేకంగా అవగాహన కల్పించాలని సూచించారు. టి.బి. బాధితులకు అవసరమైన పోషక సహాయం అందేలా నిక్షయ్ పోషణ అభియాన్, నిక్షయ్ మిత్ర కార్యక్రమాల ద్వారా సహకారం అందించేందుకు స్పాన్సర్లను ప్రోత్సహించాలని కలెక్టర్ తెలిపారు. సమాజంలోని వివిధ వర్గాలు భాగస్వాములై టి.బి. రోగులకు అవసరమైన సహాయాన్ని అందించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం జిల్లా స్థాయి కమిటీ టి.బి. ముక్త భారత్ అభియాన్ అమలును పర్యవేక్షించడంతో పాటు, వివిధ శాఖల మధ్య సమన్వయం కల్పించడం, టి.బి. స్క్రీనింగ్, అవగాహన, చికిత్స, పోషక సహాయ కార్యక్రమాలను సమీక్షించడం వంటి బాధ్యతలను నిర్వహించాల్సి ఉంటుందని తెలిపారు. టి.బి. రహిత వరంగల్ జిల్లా సాధన లక్ష్యంగా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని, ప్రజల భాగస్వామ్యంతో స్క్రీనింగ్, నివారణ, చికిత్స, పోషక సహాయ కార్యక్రమాలను మరింత విస్తృతంగా చేపట్టాలని కలెక్టర్ డా. సత్య శారద సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వై.వి. గణేశ్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. బి. రాజా రెడ్డి, నర్సంపేట మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డా. సంధ్యా రాణి, ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి సూపరింటెండెంట్ డా. దామోదరి బాయి, టి.బి. ప్రోగ్రాం అధికారి డా. అరుణ్ జోషి, డి.ఆర్.డి.ఓ నాగ పద్మజ, జెడ్‌పీ సీఈఓ ఎన్. వసంత, ఎన్‌సీసీ కమాండర్ కెప్టెన్ సదానందం, ఎస్. కీర్తన మాల, ఎన్‌సీసీ క్యాడెట్లు, మండల ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.





## ఘనంగా స్టూడెంట్ కౌన్సిల్ ప్రమాణ స్వీకారం



**హన్మకొండ, సెప్టెంబర్ 19 (జై భీమ్ న్యూస్)**

జులైవాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నూతనంగా ఎన్నికైన స్టూడెంట్ కౌన్సిల్ విద్యార్థి నాయకుల ప్రమాణ స్వీకారోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమానికి ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొడారి భాస్కర్ రెడ్డి నూతనంగా ఎన్నికైన విద్యార్థి నాయకులకు అధికారిక బ్యాడ్జీలు, స్కార్ఫ్‌లు అందజేసి బాధ్యతలు అప్పగించారు. అనంతరం విద్యార్థులతో ప్రమాణ స్వీకారం చేయించారు. స్టూడెంట్ కౌన్సిల్‌లో హెడ్ బాయ్‌గా ఎస్. మనోజ్ కుమార్, హెడ్ గర్ల్‌గా జి. సనా, స్పోర్ట్స్ కెప్టెన్‌గా కే. సోమేశ్వర్, డిప్యూటీ హెడ్ బాయ్‌గా డి. పూర్ణచందర్, డిప్యూటీ హెడ్ గర్ల్‌గా పి. వైష్ణవి, స్పోర్ట్స్ వైస్ కెప్టెన్‌గా ఎస్. ప్రభాస్ బాధ్యతలు స్వీకరించారు. ప్రమాణ స్వీకారం అనంతరం నూతన విద్యార్థి నాయకులు మాట్లాడుతూ పాఠశాల నిబంధనలకు కట్టుబడి, క్రమశిక్షణతో తమ బాధ్యతలను నిర్వర్తిస్తామని తెలిపారు. పాఠశాల అభివృద్ధికి కృషి చేయడంతో పాటు విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను ఉపాధ్యాయుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, బాధ్యతాయుత ప్రవర్తన, క్రమశిక్షణ పెంపొందించాలనే ఉద్దేశంతో స్టూడెంట్ కౌన్సిల్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. చదువుతో పాటు నాయకత్వ నైపుణ్యాలను పెంపొం దించుకోవడం ద్వారా విద్యార్థులు భవిష్యత్తులో బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఉపాధ్యాయులు నూతన విద్యార్థి నాయకులను అభినందిస్తూ, తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు.

కార్యక్రమానికి ప్రొటెమ్ స్పీకర్ జంగిలి వెంకటేశ్వరరావు, పాఠశాల ఉపాధ్యాయ బృందం, పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులు, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## రూ.1.38 కోట్ల రద్దయిన పాత కరెన్సీ పట్టివేత

- చెల్లుబాటు అయ్యే నగదుగా మార్చేందుకు యత్నం.. ఎనిమిది మంది అరెస్ట్
- కాజీపేట పోలీసుల వాహన తనిఖీల్లో వెలుగులోకి అక్రమ కరెన్సీ వ్యవహారం

**కాజీపేట, సెప్టెంబర్ 19 (జై భీమ్ క్రైమ్ న్యూస్)**

రద్దు చేయబడిన పాత రూ.500, రూ.1,000 నోట్లను అక్రమంగా చలామణి చేసి వాటి స్థానంలో చెల్లుబాటు అయ్యే కరెన్సీని పొందేందుకు ప్రయత్నిస్తున్న ఎనిమిది మందిని కాజీపేట పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుల వద్ద నుంచి రూ.1 కోటి 38 లక్షల 50 వేల విలువైన రద్దయిన పాత కరెన్సీ నోట్లు, రూ.6 వేల చెల్లుబాటు అయ్యే నగదు, ఒక మారుతి ఎర్టిగా కారు, పది మొబైల్ ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కేంద్ర ప్రభుత్వం 2016 నవంబర్ 8న అప్పటి సిరీస్‌కు చెందిన రూ.500, రూ.1,000 నోట్లను చట్టబద్ధ చెలామణి నుంచి ఉపసంహరించింది. అనంతరం రద్దు చేసిన నిర్దిష్ట బ్యాంకు నోట్లకు సంబంధించి 2017లో ప్రత్యేక చట్టపరమైన నిబంధనలు అమల్లోకి వచ్చాయి. ఈ నేపథ్యంలో రద్దయిన పాత నోట్లను అక్రమంగా చలామణి చేసేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారన్న సమాచారంతో పోలీసులు నిఘా ఏర్పాటు చేశారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సెప్టెంబర్ 18న కాజీపేట చౌరస్తా వద్ద పోలీసులు వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా అనుమానాస్పదంగా కనిపించిన మారుతి ఎర్టిగా కారు నంబర్ టీఎస్ 19 ఏ 5858ను ఆపి తనిఖీ చేశారు. వాహనంలో ఉన్న వ్యక్తుల వద్ద భారీ మొత్తంలో రద్దయిన పాత కరెన్సీ నోట్లు గుర్తించడంతో వారిని అదుపులోకి తీసుకుని విచారించారు. పోలీసుల ప్రాథమిక దర్యాప్తులో ముల్లా అబ్బాస్ అలీ, బాషనేని మల్లేష్, తంగెళ్ల కృష్ణ మోహన్, కుక్కల సంపత్, రైనాకుల శ్రీధర్, పల్లపు రాజు, మాంకాల గణేష్, మహంకాళి శ్యాంసుందర్ కలిసి ముందస్తు ప్రణాళికతో రద్దయిన పాత రూ.500, రూ.1,000 నోట్లను తమ వద్ద ఉంచుకున్నట్లు గుర్తించారు. వరంగల్, హనుమకొండ పట్టణ పరిధిలో ప్రజలను పావులుగా ఉపయోగించుకుని రద్దయిన పాత నోట్లను మార్పిడి చేసి వారి నుంచి చెల్లుబాటు అయ్యే అసలు కరెన్సీని పొందేందుకు ప్రయత్నించినట్లు పోలీసులు ప్రాథమికంగా గుర్తించారు. ఈ వ్యవహారంపై కాజీపేట పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నంబర్ 261/2026గా కేసు నమోదు చేసి, భారతీయ న్యాయ సంహితలోని సంబంధిత సెక్షన్లతో పాటు నిర్దిష్ట బ్యాంకు నోట్ల బాధ్యతల విరమణ చట్టం, 2017లోని సంబంధిత సెక్షన్ల కింద దర్యాప్తు కొనసాగిస్తున్నారు. నిందితుల నుంచి రూ.1,38,50,000 విలువైన రద్దయిన పాత కరెన్సీ, రూ.6,000 చెల్లుబాటు అయ్యే నగదు, మారుతి ఎర్టిగా కారు, పది మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. పాత నోట్లను ఎక్కడి నుంచి సేకరించారు, ఎవరికి అప్పగించేందుకు ప్రయత్నించారు, ఈ వ్యవహారంలో ఇంకా ఎవరెవరికి సంబంధం ఉంది అనే కోణాల్లో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. అరెస్టయిన ఎనిమిది మందిలో కొందరిపై గతంలో కూడా కేసులు నమోదైనట్లు పోలీసులు వెల్లడించడంతో వారి గత నేర చరిత్రపైనా ఆరా తీస్తున్నారు. ఈ వ్యవహారం వెనుక ఇంకా ఎవరైనా ఉన్నారా అనే కోణంలోనూ దర్యాప్తు కొనసాగుతోంది. ఈ కేసును ఛేదించడంలో కీలకపాత్ర పోషించిన కాజీపేట ఇన్‌స్పెక్టర్ జె. శ్యాంసుందర్, ఎస్‌ఐలు ఎస్. మౌనిక, బి. శివ, టి. యాదగిరి, హెడ్ కానిస్టేబుల్ కె. శ్రీనివాస్‌తో పాటు ఇతర పోలీసు సిబ్బందిని కాజీపేట ఏసీపీ పింగిలి ప్రశాంత్ రెడ్డి అభినందించారు. రద్దు చేయబడిన పాత రూ.500, రూ.1,000 నోట్లను ఎవరైనా చెల్లుబాటు అయ్యే కరెన్సీగా చూపిస్తూ ఇచ్చేందుకు ప్రయత్నిస్తే వాటిని స్వీకరించవద్దని పోలీసులు ప్రజలకు సూచించారు. పాత నోట్లను మార్పిడి చేస్తామని, అధిక మొత్తంలో చెల్లుబాటు అయ్యే నగదు ఇస్తామని లేదా భారీ లాభాలు వస్తాయని చెప్పే వ్యక్తులను నమ్మవద్దని హెచ్చరించారు. అసాధారణంగా అధిక లాభాలు వస్తాయని చెప్పి పాత కరెన్సీ లేదా నగదు లావాదేవీలకు పాల్పడవద్దని సూచించారు. ఎవరైనా రద్దయిన పాత నోట్లు లేదా అనుమానాస్పద ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన ప్రతిపాదనలు చేస్తే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని కోరారు. అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలు లేదా భారీ మొత్తంలో రద్దయిన పాత కరెన్సీ తరలింపుపై సమాచారం ఉన్నవారు భయపడకుండా పోలీసులకు తెలియజేయాలని సూచించారు. ఇలాంటి నేరాలకు సహకరించడం, అక్రమ కరెన్సీ మార్పిడిలో పాల్గొనడం లేదా ప్రజలను మోసం చేసే కార్యకలాపాలకు సహకరించడం చట్టపరమైన చర్యలకు దారితీస్తుందని పోలీసులు హెచ్చరించారు.

జై భీమ్
తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా
Jai Bheem TV
STRUGGLE FOR JUSTICE
సామాన్యుడి ఆయుధంగా
ఆదివారం 20- 09- 2026
www.jaibheemtv.com





### వినాయక నిమజ్జనం సందర్భంగా

## ట్రైసిటీలో ట్రాఫిక్ ఆంక్షలు

- సెప్టెంబర్ 23 ఉదయం 10 గంటల నుంచి 25 సాయంత్రం 5 గంటల వరకు ఆంక్షలు
- భారీ వాహనాలకు ప్రత్యామ్నాయ మార్గాలు.. నిమజ్జన శోభాయాత్ర మార్గాల్లో వాహనాల నిలుపుదలపై నిషేధం
- వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, ఐపీఎస్

**వరంగల్, సెప్టెంబర్ 19 (జై భీమ్ న్యూస్)**

వినాయక నిమజ్జనాన్ని పురస్కరించుకుని వరంగల్--హనుమకొండ--కాజీపేట ట్రైసిటీ పరిధిలో ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తున్నట్లు వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, ఐపీఎస్ తెలిపారు. వినాయక నిమజ్జనం సందర్భంగా నగరంలో భారీగా శోభాయాత్రలు నిర్వహించనున్న నేపథ్యంలో నిమజ్జన విగ్రహాలను తరలించే మార్గాల్లో ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఈ మేరకు సెప్టెంబర్ 23, 2026 ఉదయం 10 గంటల నుంచి సెప్టెంబర్ 25, 2026 సాయంత్రం 5 గంటల వరకు ట్రాఫిక్ ఆంక్షలు అమల్లో ఉంటాయని కమిషనర్ వెల్లడించారు. నిమజ్జన సమయంలో నగరంలోకి భారీ వాహనాలను అనుమతించకుండా నగర శివార్లలోనే వాటిని నిలిపివేసి ప్రత్యామ్నాయ మార్గాల్లో మళ్లించనున్నారు. ములుగు--భూపాలపల్లి వై పు నుంచి హైదరాబాద్‌కు వెళ్లే భారీ వాహనాలు ఆరేపల్లి వద్ద ఔటర్ రింగ్ రోడ్డులోకి ప్రవేశించి వెళ్లాలి. భూపాలపల్లి--పరకాల నుంచి ఖమ్మం వైపు వెళ్లే భారీ వాహనాలు ఆరేపల్లి, కరుణాపురం, వెంకటాపూర్, ఐనవోలు, పున్నేలు క్రాస్‌రోడ్ మీదుగా ఖమ్మం రోడ్డుకు చేరుకోవాలి. భూపాలపల్లి--పర కాల నుంచి నర్సంపేట వైపు వెళ్లే భారీ వాహనాలు కొత్తపేట, రెడ్డిపాలెం, జాన్పరాలు, గొర్రెకుంట మార్గంలో వెళ్లాలని సూచించారు. కరీంనగర్ నుంచి ఖమ్మం వైపు వెళ్లే భారీ వాహనాలు చింతగట్టు వద్ద ఓఆర్ఆర్‌పైకి చేరుకుని యూటర్న్ తీసుకుని కరుణాపురం, వెంకటాపూర్, ఐనవోలు, పున్నేలు క్రాస్‌రోడ్ మీదుగా ఖమ్మం వైపు వెళ్లాలి. ఖమ్మం నుంచి కరీంనగర్, హైదరాబాద్ వైపు వెళ్లే భారీ వాహనాలు పున్నేలు క్రాస్‌రోడ్, ఐనవోలు ఆర్చ్, వెంకటాపూర్, కరుణాపురం మీదుగా వెళ్లాలి. హైదరాబాద్ నుంచి ఖమ్మం వైపు వెళ్లే భారీ వాహనాలు కూడా కరుణాపురం, వెంకటాపూర్, ఐనవోలు, పున్నేలు క్రాస్‌రోడ్ మార్గాన్ని వినియోగించాలి. సిటీ లోపలికి వచ్చే భారీ వాహనాలను నగర పరిధికి వెలుపలే నిలిపివే యాలని, నిమజ్జన సమయంలో ఎలాంటి భారీ వాహనాలను నగరంలోకి అనుమతించబోమని పోలీసులు స్పష్టం చేశారు. హైదరాబాద్ నుంచి నర్సంపేట వైపు వెళ్లే భారీ వాహనాలు కరుణాపురం నుంచి ఓఆర్ఆర్ మీదుగా ఆరేపల్లి, ఆత్మకూరు, కటాక్షపూర్, మల్లంపల్లి మార్గంలో నర్సంపేటకు వెళ్లాలి. నర్సంపేట నుంచి వరంగల్, హైదరాబాద్ వైపు వెళ్లే భారీ వాహనాలు మల్లంపల్లి, కటాక్షపూర్, ఆత్మకూరు, ఆరేపల్లి మీదుగా ఓఆర్ఆర్‌కు చేరుకోవాలి. ఇక నగరంలో తిరిగే బస్సులకు కూడా మార్గాల్లో మార్పులు చేశారు. ములుగు, పరకాల వైపు నుంచి వచ్చే బస్సులు పెద్దమ్మగడ్డ, కేయూసీ, సి.వి.పి. అంబేద్కర్ సెంటర్, ఏషియన్ శ్రీదేవి మాల్ మీదుగా బస్టాండ్‌కు చేరుకోవాలి. హనుమకొండ బస్టాండ్ నుంచి ములుగు, కరీంనగర్ వైపు వెళ్లే బస్సులు ఏషియన్ శ్రీదేవి మాల్, అంబేద్కర్ సెంటర్, సీపీఓ, కేయూసీ జంక్షన్ మీదుగా వెళ్లాలి. హనుమకొండ బస్టాండ్ నుంచి నర్సంపేట, కొత్తగూ డెం, భద్రాచలం, తొర్రూరు, ఖమ్మం వైపు వెళ్లే బస్సులు బాల సముద్రం, అదాలత్, హంటర్ రోడ్ మీదుగా ప్రయాణించాలి. వరంగల్ బస్టాండ్ నుంచి హనుమకొండ వైపు వచ్చే బస్సులు చింతల్ బ్రిడ్జి, రంగశాయిపేట, నాయుడు పెట్రోల్ పంప్ సెంటర్, ఉర్సుగుట్ట, అదాలత్, బాలసముద్రం రోడ్ మీదుగా హనుమకొండకు చేరుకోవాలి. కాజీపేట నుంచి వరంగల్ వైపు వెళ్లే కార్లు, ఇతర చిన్న వాహనాలు ఫాతిమా జంక్షన్, వడ్డేపల్లి చర్చి, కేయూసీ జంక్షన్, పెద్దమ్మగడ్డ, ములుగు రో డ్డు, ఎంజీఎం, జెమిని, పోతన జంక్షన్, అండర్ బ్రిడ్జి, హెడ్ పోస్టాఫీస్, వరంగల్ బస్టాండ్, వెంకట్రామ్ సర్కిల్ మీదుగా వెళ్లాలి. వరంగల్ నుంచి కాజీపేట వైపు వెళ్లే కార్లు, ఇతర చి న్న వాహనాలు వెంకట్రామ్ సర్కిల్, వరంగల్ బస్టాండ్, హెడ్ పోస్టాఫీస్, అండర్ బ్రిడ్జి, పోతన జంక్షన్, జెమిని, ఎంజీఎం, ములుగు రోడ్డు, పెద్దమ్మగడ్డ, కేయూసీ జంక్షన్, వడ్డేపల్లి చర్చి, ఫాతిమా జంక్షన్ మీదుగా వెళ్లాలని పోలీసులు సూచిం చారు. నిమజ్జన వాహనాలకు కూడా ప్రత్యేక మార్గాలను నిర్దేశించారు. సిద్ధేశ్వర గుండంలో నిమజ్జనం పూర్తయిన అన ంతరం వాహనాలు శాయంపేట వైపు వెళ్లే రోడ్డు ద్వారా వెళ్లా లి. శాయంపేట వైపు నుంచి వచ్చే వినాయక విగ్రహ వాహ నాలు హంటర్ రోడ్, అదాలత్, హనుమకొండ చౌరస్తా మీదు గా ప్రయాణించాలి. ఎక్సైజ్ కాలనీ, రెవెన్యూ కాలనీ, వడ్డేపల్లి ప్రాంతాల నుంచి వచ్చే వినాయక విగ్రహాలను బంధం చెరు వులో నిమజ్జనం చేయాలి. చిన్న వడ్డేపల్లి చెరువులో నిమజ్జనం చేసిన వాహనాలు ఎనుమాముల రోడ్డు నుంచి నర్సంపేట రోడ్డు వైపు వెళ్లాలి. నిమజ్జన శోభాయాత్ర జరిగే మార్గాల్లో, అలాగే నిమజ్జనం నిర్వహించే ప్రదేశాల్లో వాహనాలను నిలు పరాదని పోలీసులు స్పష్టం చేశారు. ట్రాఫిక్ రద్దీని నివారిం చేందుకు వాహనదారులు పోలీసుల సూచనలను పాటిస్తూ ప్రత్యామ్నాయ మార్గాలను వినియోగించాలని కోరారు. వినా యక నిమజ్జన వేడుకలు ప్రశాంతంగా, ఎలాంటి అవాం ఛనీయ ఘటనలు లేకుండా సజావుగా నిర్వహించేందుకు ప్రజలు, వాహనదారులు ట్రాఫిక్ పోలీసులకు సహకరించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, ఐపీఎస్ విజ్ఞప్తి చేశారు.

### అకీరా ఎంబిబిఎస్ ఆశయాన్ని నెరవేర్చిన

# డాక్టర్ బరిగెల శివ

- సహృదయభావంతో సాయం అందించిన దాతలు
- అభినందనలు తెలిపిన డాక్టర్ బరిగెల శివ
- ఎంబిబిఎస్ కల నెరవేర్చడం కోసం కదలి వచ్చిన సహృదయులు
- అకీరాకు మాట ఇచ్చి నిలబెట్టుకున్న డా. బరిగెల శివ
- పేదింటి అమ్మాయి డాక్టర్ కల ఆగకూడదనుకున్నా.. మాట ఇచ్చా.. నిలబెట్టుకున్నా
- 'నాకు అధికారం లేకపోవచ్చు.. కానీ ప్రజల కోసం స్పందించే కలం నా చేతిలో ఉంది' : డా. బరిగెల శివ
- జై భీమ్ టీవీ ఫౌండర్, చైర్మన్। ప్రజాదరణ పార్టీ వ్యవస్థాపకులు





**హైద్రాబాద్, సెప్టెంబర్ 19 (జై భీమ్ న్యూస్)**

పేదరికం ఒక విద్యార్థి ప్రతిభకు, ఆశయానికి అడ్డంకి కాకూడదనే సంకల్పంతో ముందుకు వచ్చిన ప్రయత్నానికి ఫలితం లభించింది. పేద కుటుంబానికి చెందిన కొండేటి అకిరా డాక్టర్ కావాలనే కలతో కష్టపడి ఎంబీబీఎస్ సీటు సాధించినప్పటికీ, అడ్మిషన్‌కు అవసరమైన డబ్బు సమకూర్చుకోలేక సీటును కోల్పోయే పరిస్థితి ఏర్పడింది. ఆ సమయంలో కన్నీళ్లతో తన బాధను వ్యక్తం చేసిన అకిరా పరిస్థితి డా. బరిగెల శివను కదిలించింది. ఆమెతో వ్యక్తిగత పరిచయం లేకపోయినా, ఆమె కుటుంబ పరిస్థితులు పూర్తిగా తెలియకపోయినా, ఒక పేదింటి అమ్మాయి డాక్టర్ కావాలనే కలతో పోరాడుతోందనే విషయం మాత్రమే తనను స్పందించేలా చేసిందని ఆయన తెలిపారు. డబ్బుల కొరత కారణంగా ఒక విద్యార్థి భవిష్యత్తు ఆగిపోకూడదనే ఉద్దేశంతో అకిరాకు అండగా నిలిచిన డా. బరిగెల శివ, అవసరమైతే రూ.2 లక్షలు సాయం చేస్తానని హామీ ఇచ్చారు. "ఎవరూ సహాయం చేయకపోయినా నువ్వు భయపడవద్దు.. నీ ఎంబీబీఎస్ కల ఆగకుండా చూస్తాను" అంటూ ఆమెకు ధైర్యం చెప్పారు. అకిరా పరిస్థితిని ప్రజల ముందుకు తీసుకువచ్చేందుకు జై భీమ్ టీవీ, జై భీమ్ దినపత్రిక ద్వారా కథనాన్ని ప్రచురించడంతో పాటు సోషల్ మీడియా ద్వారా విషయాన్ని విస్తృతంగా తెలియజేశారు. ఒక చిన్న కథనంగా ప్రారంభమైన ఈ ప్రయత్నం అనేక మంది మనసులను కదిలించింది. అకిరా డాక్టర్ కావాలనే కలను తెలుసుకున్న పలువురు తమకు తోచినంత ఆర్థిక సహాయం అందించగా, మరికొందరు నైతికంగా ప్రోత్సహించారు. ఇంకొందరు కథనాన్ని ఇతరులకు చేరవేసి మరింత మందిని ఈ ప్రయత్నంలో భాగస్వాములను చేశారు. ఒకరి స్పందన మరొకరికి స్ఫూర్తిగా మారడంతో అనేక చేతులు కలిశాయి. ఒక్కొక్కరి సహకారం కలసి అకిరా భవిష్యత్తుకు బలమైన అండగా నిలిచింది. ఈ సందర్భంగా డా. బరిగెల శివ మాట్లాడుతూ, ప్రజలు అందించిన సహాయం కేవలం ఆర్థిక సహాయం కాదని, ఒక అమ్మాయి కలకు ఇచ్చిన ధైర్యమని, ఒక కుటుంబానికి ఇచ్చిన ఆశ అని, ఒక భవిష్యత్తుకు వేసిన పునాది అని పేర్కొన్నారు. అకిరా పరిస్థితిని మరింత వివరంగా తెలియజేసేందుకు మహేశ్వరం మెడికల్ కాలేజీ యాజమాన్యం, డైరెక్టర్‌ను కలిసి ఆమె ఆర్థిక పరిస్థితి, ఎంబీబీఎస్ సీటు సాధించిన నేపథ్యం, డాక్టర్ కావాలనే లక్ష్యాన్ని వివరించినట్లు తెలిపారు. అకిరా చదువుకు అవసరమైన సహకారం, సదుపాయాల విషయంలో కాలేజీ యాజమాన్యం కూడా సానుకూలంగా స్పందించడం సంతోషాన్ని కలిగించిందన్నారు. దీంతో కొండేటి అకిరా మహేశ్వరం మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ అడ్మిషన్ పొందింది. ఒకప్పుడు చేతిలో సీటు ఉన్నా డబ్బులు లేక ఆ సీటు పోతుందేమోనని కన్నీళ్లు పెట్టుకున్న అమ్మాయి.. నేడు మెడికల్ కాలేజీలో విద్యార్థినిగా అడుగుపెట్టింది. ఈ పరిణామం ఆమె కుటుంబంలో ఆనందాన్ని నింపింది. అకిరా ఎంబీబీఎస్ అడ్మిషన్ కేవలం ఒక విద్యార్థి కాలేజీలో చేరిన సంఘటనగా కాకుండా, సమాజం ఒక్కటై స్పందిస్తే ఒక మనిషి జీవితంలో ఎంతటి మార్పు తీసుకురాగలదో చూపించిన ఉదాహరణగా చూడాలని డా. బరిగెల శివ అన్నారు. ప్రతిభ, పట్టుదల ఉన్నప్పటికీ ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఉన్నత విద్యకు దూరమవుతున్న ఎంతోమంది విద్యార్థులు ఉన్నారని, అలాంటి విద్యార్థుల కోసం సమాజంలోని ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. ఒకరి సహాయం చిన్నదిగా కనిపించినా, ఆ సహాయం ఒక విద్యార్థి జీవితాన్ని పూర్తిగా మార్చగలదని పేర్కొన్నారు. అకిరా విషయంలో అదే జరిగిందన్నారు. సమాజంలో మంచి పని చేయడానికి ముందుకు వచ్చినప్పుడు ఆటంకాలు, విమర్శలు, అవమానాలు ఎదురైనా వెనక్కి తగ్గకూడదని డా. బరిగెల శివ అన్నారు. ఒకరి భవిష్యత్తు కోసం చేస్తున్న పని అయితే విమర్శలు తమ అడుగులను ఆపకూడదన్నారు. అకిరా డాక్టర్ కావాలనే కల నెరవేరే వరకు తన వంతు బాధ్యతగా ముందుకు వెళ్లానని, ఇదే విధంగా ప్రజా సమస్యల విషయంలోనూ స్పందిస్తానని తెలిపారు. "నాకు అధికారం ఉండకపోవచ్చు.. పదవి ఉండకపోవచ్చు.. కానీ ప్రజల సమస్యల కోసం ముందువరుసలో ఉండే బాధ్యతగల పౌరుడిగా పనిచేస్తాను. ప్రతి సమస్యకు వెంటనే పరిష్కారం ఇవ్వగల శక్తి నా చేతుల్లో లేకపోయినా, ఆ సమస్యను ప్రజల ముందుకు తీసుకురాగల కలం నా చేతిలో ఉంది. ఆ కలాన్ని ప్రజల కోసం ఉపయోగిస్తాను" అని ఆయన పేర్కొన్నారు. జై భీమ్ టీవీ, జై భీమ్ దినపత్రిక ద్వారా ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకురావడం తన బాధ్యతగా భావిస్తున్నానని డా. బరిగెల శివ తెలిపారు. పేద కుటుంబాల సమస్యలు, విద్య కోసం ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు, వైద్యం కోసం ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలు, న్యాయం కోసం ఎదురుచూస్తున్న బాధితుల సమస్యలను తన పరిధిలో ప్రజల ముందుకు తీసుకురావడానికి కృషి చేస్తానన్నారు. ప్రజల సమస్యలపై స్పందించేందుకు పదవి ఉండాల్సిన అవసరం లేదని, మానవత్వం, సామాజిక బాధ్యత ఉంటే చాలని ఆయన అన్నారు. భవిష్యత్తులో ప్రజలు అవకాశం కల్పించి చట్టసభల్లో పనిచేసే అవకాశం లభిస్తే పేద విద్యార్థుల కోసం మరింత పెద్ద స్థాయిలో పనిచేయాలనే సంకల్పం ఉందని డా. బరిగెల శివ తెలిపారు. ప్రతిభ ఉన్నా ఆర్థిక ఇబ్బందుల కారణంగా చదువు మధ్యలోనే ఆపుకునే పరిస్థితి లేకుండా చూడాల్సిన అవసరం ఉందన్నారు. పేద విద్యార్థులకు విద్య అందుబాటులోకి తీసుకురావడం, విద్యాసంస్థలను బలోపేతం చేయడం, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాల పిల్లలకు ఉన్నత విద్యలో అవకాశాలు కల్పించడం వంటి అంశాలపై విధానపరమైన పరిష్కారాల కోసం కృషి చేయాలనేది తన ఆకాంక్ష అని తెలిపారు. చట్టసభలో అవకాశం లభిస్తే కేవలం పదవి కోసం కాకుండా ప్రజల సమస్యలకు విధానపరమైన పరిష్కారాలు తీసుకురావడానికి పనిచేయాలనేది తన లక్ష్యమన్నారు.

సమాజానికి కేవలం రాజకీయ చైతన్యం మాత్రమే కాకుండా ఓటు చైతన్యం, ఆర్థిక చైతన్యం, విద్యా చైతన్యం, చట్టపరమైన అవగాహన, సామాజిక బాధ్యత అవసరమని డా. బరిగెల శివ అన్నారు. ప్రజలు తమ హక్కులను తెలుసుకోవాలని, సమస్యలను ప్రశ్నించాలని, విషయాలను అర్థం చేసుకుని ఆలోచించాలని సూచిం చారు. పిల్లలకు మంచి విద్య అందించడం, కుటు ంబ ఆర్థిక స్థితిని మెరుగుపరచడం, భవిష్యత్ తరాలకు మెరుగైన అవకాశాలు కల్పించడం ప్రతి కుటుంబం బాధ్యతగా భావించాలన్నారు. అధికారం ఎవరి చేతిలో ఉన్నా ప్రజల సమస్యలే ప్రధానంగా ఉండాలని పేర్కొన్నారు. కొండేటి అకిరా ఎంబీబీఎస్ అడ్మిషన్ పొందడం ఆమె ప్రయాణానికి ముగింపు కాదని, డాక్టర్ కావాలనే లక్ష్యానికి తొలి అడుగు మాత్రమేనని డా. బరిగెల శివ అన్నారు. "అకిరా.. ఈరోజు నువ్వు మహేశ్వరం మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ అడ్మిషన్ తీసుకున్నావు. ఇక నీ ప్రయాణం మరింత బాధ్యతతో కొనసాగాలి. ఒక రోజు తెల్లకోటు ధరించి 'డాక్టర్ కొండేటి అకిరా'గా నిలబడాలి. నీలా ఆర్థిక ఇబ్బందులతో చదువుకోవడానికి కష్టపడుతున్న మరో విద్యార్థికి నువ్వు అండగా నిలవాలి. నువ్వు మంచి డాక్టర్‌గా ఎదిగి సమాజానికి సేవ చేయాలి. నిన్ను చూసి మరో పేద పిల్లవాడు తన కలను నమ్మాలి" అని ఆకాంక్షించారు. అకిరా కోసం ఆర్థిక సహాయం చేసిన ప్రతి ఒక్కరికీ, ప్రోత్సాహం అందించిన వారికి, కథనాన్ని ఇతరులకు చేరవేసిన వారికి, ఆమె కోసం మంచి మాట చెప్పిన వారికి, ఆమె భవిష్యత్తు గురించి ఆలోచించిన ప్రతి ఒక్కరికీ డా. బరిగెల శివ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఒక చిన్న కథనం ఇంతమంది మనసులను కదిలిస్తుందని తాను కూడా ఊహించలేదని, అయితే అదే కథనం ఒక పేద అమ్మాయి జీవితంలో కొత్త అధ్యాయానికి కారణమైందని అన్నారు. కన్నీళ్లతో మొదలైన అకిరా ప్రయాణం నేడు ఎంబీబీఎస్ అడ్మిషన్‌తో కొత్త దశలోకి అడుగుపెట్టింది. ఆర్థిక ఇబ్బందులతో తన సీటు పోతుందేమోనని భయపడిన అమ్మాయి.. ఇప్పుడు డాక్టర్ కావాలనే లక్ష్యంతో మెడికల్ కాలేజీలో అడుగుపెట్టింది. ఆమెకు అండగా నిలిచిన ప్రతి ఒక్కరి సహకారం ఈ ప్రయాణంలో కీలకంగా మారింది. ఒక చిన్న కథనం ద్వారా మొదలైన స్పందన అనేక చేతులను కలిపి ఒక పేద అమ్మాయి కలకు బలమైన పునాదిగా నిలిచింది. అకిరా భవిష్యత్తులో మంచి వైద్యురాలిగా ఎదిగి, తనకు అండగా నిలిచిన సమాజానికి సేవ చేయాలని, తనలాంటి మరెంతో మంది పేద విద్యార్థుల కలలకు అండగా నిలవాలని డా. బరిగెల శివ ఆకాంక్షించారు.

## రూ.15 లక్షలతో మురికి కాలువ నిర్మాణానికి శంకుస్థాపన

**హుజురాబాద్, 19 సెప్టెంబర్ 2026 (జై భీమ్ న్యూస్)**

హుజురాబాద్ పట్టణంలో మౌలిక వసతుల అభివృద్ధి, పారిశుద్ధ్య మెరుగుదలకు మున్సిపాలిటీ చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా పట్టణంలోని సైదాపూర్ క్రాస్ రోడ్ నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు రూ.15 లక్షల వ్యయంతో చేపట్టనున్న మురికి కాలువ నిర్మాణ పనులకు హుజురాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ రొంటాల సుహాసిని మనోజ్ రావు శంకుస్థాపన చేశారు. పట్టణ ప్రజలకు మెరుగైన పారిశుద్ధ్య వసతులు కల్పించడంతో పాటు మురుగు నీటి సమస్యను పరిష్కరించేందుకు అవసరమైన మౌలిక వసతులను అభివృద్ధి చేస్తున్నట్లు ఈ సందర్భంగా చైర్‌పర్సన్ తెలిపారు. సైదాపూర్ క్రాస్ రోడ్ నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు నిర్మించనున్న మురికి కాలువతో మురుగు నీరు సక్రమంగా ప్రవహించే అవకాశం ఉండటంతో పాటు వర్షాకాలంలో నీరు నిలిచిపోవడం, పారిశుద్ధ్య సమస్యలు తలెత్తడం వంటి ఇబ్బందులు తగ్గే అవకాశం ఉందన్నారు. నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా చేపట్టి నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను సూచించారు. పనుల సమయంలో ప్రజలకు, వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, నిర్మాణం పూర్తయిన అనంతరం మురుగు నీరు ఎలాంటి అడ్డంకులు లేకుండా సక్రమంగా ప్రవహించేలా కాలువ నిర్మాణం ఉండాలని అధికారులకు సూచించారు. పట్టణంలో ప్రజలకు నేరుగా ఉపయోగపడే అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇస్తూ దశలవారీగా మౌలిక వసతులను మెరుగుపరుస్తున్నామని చైర్‌పర్సన్ పేర్కొన్నారు. పారిశుద్ధ్య నిర్వహణలో ప్రజలు కూడా మున్సిపాలిటీకి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అంజలి, కౌన్సిలర్లు కొండ ప్రశాంతి, మహమ్మద్ ఖలీద్ హుస్సేన్, బోరాగాల మొగిలి, బండ వెన్నెల నవీన్, సందమల్ల పుణ్య బాబు, కాంగ్రెస్ నాయకులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. రూ.15 లక్షల వ్యయంతో చేపడుతున్న ఈ మురికి కాలువ నిర్మాణం పూర్తయితే




సంబంధిత ప్రాంత ప్రజలకు పారిశుద్ధ్య పరంగా ప్రయోజనం కలగడంతో పాటు మురుగు నీటి పారుదల సమస్యకు పరిష్కారం లభించనుందని స్థానికులు పేర్కొన్నారు.

# టాటా సన్స్ లిస్టింగ్‌కే ఎస్పీ మద్దతు



**జై భీమ్ న్యూస్, బిజినెస్ :**
టాటా గ్రూప్ హోల్డింగ్ కంపెనీ టాటా సన్స్ లిస్టింగ్‌కే షాపూర్‌జీ పలోంజీ (ఎస్పీ) గ్రూప్ మద్దతు పలికింది. టాటా సన్స్‌లో 18.4 శాతం వాటా కలిగిన ఎస్పీ గ్రూప్.. టాటా ట్రస్ట్‌ల తర్వాత రెండో అతిపెద్ద వాటాదారు. టాటా సన్స్ లిస్టింగ్‌తో కంపెనీ కార్యకలాపాల్లో పారదర్శకతతో పాటు ప్రజా జవాబుదారీతనం కూడా పెరుగుతుందని ఎస్పీ గ్రూప్ చైర్మన్ షాపూర్ మిస్త్రీ శుక్రవారం అన్నారు. కంపెనీలో మెజారిటీ (66 శాతం) వాటాదారులైన టాటా ట్రస్ట్‌లు లిస్టింగ్‌ను వ్యతిరేకిస్తున్న నేపథ్యంలో రెండో అతిపెద్ద వాటాదారు మాత్రం భిన్న స్వరం వినిపిస్తుండటం గమనార్హం. మరో ఐదేళ్లు కంపెనీకి చైర్మన్‌గా నటరాజన్ చంద్రశేఖరన్ (చంద్ర)ను నియమించిన టాటా సన్స్ బోర్డు.. ఆర్‌బీఐ మార్గదర్శకాలకు అనుగుణంగా సంస్థ షేర్లను మార్కెట్లో నమోదు చేయాలని కూడా నిర్ణయించింది. అయితే, టాటా ట్రస్ట్‌ల చైర్మన్ నోయల్ టాటా మాత్రం చంద్ర పునర్ నియామకంతో పాటు కంపెనీ లిస్టింగ్‌ను కూడా వ్యతిరేకించారు. లిస్టింగ్‌ను తప్పించుకునేందుకు ప్రత్యామ్నాయాలను అన్వేషించాలని నోయల్ కంపెనీని కోరారు. అయితే, టాటా సన్స్ లిస్టింగ్ కేవలం ఆర్థిక, నియంత్రణ పరమైన విషయం మాత్రమే కాదని.. సామాజిక, నైతిక ఆవశ్యకత అని షాపూర్ మిస్త్రీ తన ప్రకటనలో పేర్కొన్నారు. అంతేకాదు, టాటా ట్రస్ట్‌ల దాతృత్వ పాత్రను కాపాడుకుంటూనే సంస్థ పాలన ప్రమాణాలను పటిష్ఠం చేసుకునేందుకు ఇదొక అవకాశమని అభిప్రాయపడ్డారు. ఈ విషయంలో విభేధాలకు తావివ్వకుండా వాటాదారులు, టాటా గ్రూప్ ట్రస్టీలు, డైరెక్టర్ల మధ్య సయోధ్య అవసరమన్నారు. ఇందుకోసం టాటా సన్స్, టాటా ట్రస్ట్‌లతో కలిసి పనిచేసేందుకు ఎస్పీ గ్రూప్ సిద్ధంగా ఉందన్నారు. ఎవరో ఒకరు నెగ్గాలన్నది ఉద్దేశం కాదు. కానీ, సుస్థిర సంస్థ, భారీగా దాతృత్వం, గొప్ప జవాబుదారీతనం, విస్తృత భాగస్వామ్యం.. అంతిమంగా దేశానికి గొప్ప సేవ అందించడమే లక్ష్యం కావాలని పల్లోంజీ అన్నారు.




## దేశీయంగా చిప్‌ల తయారీకి వ్యూహాత్మక ఒప్పందం

**జై భీమ్ న్యూస్, బిజినెస్ :**
స్వదేశీ చిప్ తయారీ కంపెనీలు టాటా ఎలక్ట్రానిక్స్, ఎల్‌అండ్‌టీ సెమీకండక్టర్ (ఎల్‌టీఎస్‌సీటీ) జట్టు కట్టాయి. ఇక ఇరు సంస్థల భాగస్వామ్యంతో భారత్‌లో చిప్‌లు తయారు కానున్నాయి. ఈ మేరకు కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీ శాఖల సహాయ మంత్రి జితిన్ ప్రసాద, ఇతర ఉన్నతాధికారుల సమక్షంలో ఎంవోయూపై ఆయా సంస్థలు సంతకాలు చేసి మార్చుకున్నాయి. కాగా, టాటా ఎలక్ట్రానిక్స్ దొలేరాలో ఓ చిప్ తయారీ కేంద్రాన్ని రూ.91,000 కోట్ల పెట్టుబడితో ఏర్పాటు చేస్తున్నది. మరోవైపు ఎల్‌అండ్‌టీ సెమీకండక్టర్ చిప్ డిజైన్, దాని అభివృద్ధిపై దృష్టి సారిస్తున్నది. సేవా సంస్థలకు విరాళమివ్వండి'ఎల్‌టీఎస్‌సీటీతో మా భాగస్వామ్యం కీలక అడుగు. సెమీకండక్టర్ తయారీ, ప్యాకేజింగ్, టెస్టింగ్‌లకు సంబంధించి మా సామర్థ్యాలతో ఎల్‌అండ్‌టీ సెమీకండక్టర్ డిజైనింగ్, ఇంజినీరింగ్ నైపుణ్యం తోడైతే పూర్తిస్థాయిలో సెమీకండక్టర్ ఉత్పాదక దేశంగా భారత్ పరుగులు పెట్టగలదు' అని టాటా ఎలక్ట్రానిక్స్ సీఈవో, ఎండీ రణ్‌ధీర్ ఠాకూర్ ఈ సందర్భంగా విశ్వాసాన్ని కనబర్చారు. అలాగే 'టాటా ఎలక్ట్రానిక్స్‌తో కలిసి దేశంలో తర్వాతి తరం సెమీకండక్టర్ ఉత్పత్తులను తయారు చేసే సామర్థ్యాలను నిర్మిస్తాం. గ్లోబల్ మార్కెట్లలోకి విస్తరిస్తాం' అని ఎల్‌టీఎస్‌సీటీ సీఈవో సందీప్ కుమార్ ధీమా వ్యక్తం చేశారు.



## బంగారం రూ.1,600 పెరిగి రూ.1.56 లక్షలు దాటిన తులం

**జై భీమ్ న్యూస్, బిజినెస్ :**
బంగారం ధరలు మళ్లీ ప్రియమవుతున్నాయి. గత కొన్ని రోజులుగా తగ్గుతూ వచ్చిన పుత్తడి శుక్రవారం భారీగా పుంజుకున్నది. అంతర్జాతీయ మార్కెట్లో ఇంధన ధరలు తగ్గుముఖం పట్టడంతో ద్రవ్యోల్బణం తగ్గే అవకాశాలుండటం, మదుపర్లు కొనుగోళ్ల వైపు మొగ్గుచూపడంతో వీటి ధరలు రివ్వున ఎగిశాయి. న్యూఢిల్లీ బులియన్ మార్కెట్లో 99.9 శాతం స్వచ్ఛత కలిగిన పదిగ్రాముల గోల్డ్ ధర ఏకంగా రూ.1,600 ఎగబాకి రూ.1,56,600కి చేరుకున్నది. ఈ ధర రూ.1.55 లక్షలుగా ఉన్నది. ఇటీవల కాలంలో తగ్గుముఖం పట్టిన అతి విలువైన లోహాల ధరలు తిరిగి పుంజుకున్నాయని, డాలర్, అమెరికా ట్రెజరీ ఈల్డ్స్ తగ్గుముఖం పట్టడంతో పెట్టుబడిదారులు తమ ఇన్వెస్ట్‌మెంట్లను అతి విలువైన లోహాలకు మళ్లించడం ఇందుకు కారణమని లెమన్ రీసర్చ్ బ్రోకరేజ్ హెడ్ గౌరవ్ గార్గ్ తెలిపారు. బంగారంతోపాటు వెండి పరుగులు పెట్టింది. పారిశ్రామిక వర్గాలు, నాణేల కొనుగోలుదారుల నుంచి డిమాండ్ అధికంగా ఉండటంతో కిలో వెండి ఏకంగా రూ.5 వేలు పుంజుకున్నది. బులియన్ మార్కెట్ ముగిసే సమయానికి కిలో ధర రూ.2.47 లక్షలు పలికింది. అంతకుముందు ఇది రూ.2.42 లక్షలుగా ఉన్నది. గ్లోబల్ మార్కెట్లో బ్యారెల్ క్రూడాయిల్ ధరలు 101 డాలర్లకు పడిపోవడం ధరల్లో జోష్ పెంచింది. గ్లోబల్ మార్కెట్లో ఔన్స్ గోల్డ్ ధర 51 డాలర్లు లేదా 1.17 శాతం ఎగబాకి 4,392.78 డాలర్లకు చేరుకోగా, వెండి 3 శాతం ఎగబాకి 67.21 డాలర్లు పలికింది.

## ఫండ్లలో తెలుగువారు భారీగా పెట్టుబడులు

**జై భీమ్ న్యూస్, బిజినెస్ :**
మ్యూచువల్ ఫండ్లలో పెట్టుబడులు పెట్టే తెలుగువారు గణనీయంగా పెరుగుతున్నారు. ప్రస్తుతం తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్‌లలో మ్యూచువల్ ఫండ్ ఆస్తుల విలువ రూ.2.95 లక్షల కోట్లకు చేరుకున్నట్టు అసోసియేషన్ ఆఫ్ మ్యూచువల్ ఫండ్స్ ఇన్ ఇండియా(ఆంఫీ) తాజాగా వెల్లడించింది. 2025 జూలై నాటికి ఉన్న ఫండ్ ఆస్తుల విలువ రూ.2.12 లక్షల కోట్లతో పోలిస్తే సరాసరి 19 శాతం వృద్ధిని నమోదు చేసుకున్నట్టు తెలిపింది. ఈ పెట్టుబడుల్లో హైదరాబాద్ వాటా 87 శాతంగా ఉన్నట్టు, అలాగే ఆంధ్రప్రదేశ్ వాటా 23 శాతం వృద్ధితో రూ.82,409 కోట్లుగా నమోదైనట్టు వెల్లడించింది. డిక్షనరీలు శోధించండిఎస్‌ఐపీల వినియోగం పెరుగుతుండటం, క్రమశిక్షణతో కూడిన దీర్ఘకాలిక పెట్టుబడులకు అధిక ప్రాధాన్యత లభిస్తుండటం వల్లనే ఫండ్లలో పెట్టుబడులు పెరిగాయని ఆంఫీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ వెంకట ఎన్ చలసాని తెలిపారు. మొత్తం పెట్టుబడుల్లో తెలంగాణ వాటా రూ.2,12,856 కోట్లతో టాప్-8వ స్థానంలో నిలిచింది. రాష్ట్రంలో ఫండ్లలో పెట్టుబడులు పెట్టిన వారి సంఖ్య 19.60 లక్షలు ఉండగా, వీరిలో 24.42 శాతం మంది మహిళలు కావడం విశేషం.

## పాస్‌పోర్ట్ నిబంధనల్లో మార్పులు..




**జై భీమ్ న్యూస్, బిజినెస్ :**
పాస్‌పోర్ట్ నిబంధనల్లో కేంద్ర ప్రభుత్వం పలు కీలక మార్పులు చేసింది. ముఖ్యంగా 15 ఏళ్లలోపు పిల్లల పాస్‌పోర్ట్ చెల్లుబాటు గడువును పరిమితం చేసింది. అంటే మారిన నిబంధనల ప్రకారం.. 15 సంవత్సరాలలోపు పిల్లలకు జారీచేసే సాధారణ పాస్‌పోర్ట్ గడువు ఐదేళ్లు లేదా 18 ఏళ్లు నిండే వరకు(ఏది ముందైతే అది) చెల్లుబాటవుతుంది. 2012 తర్వాత తొలిసారిగా సాధారణ పాస్‌పోర్ట్ ఫీజులను సవరించింది ప్రభుత్వం. ఈ ఏడాది జులై 1 నుంచి పాస్‌పోర్ట్ దరఖాస్తు రుసుముల్లోనూ సవరణలు అమల్లోకి వచ్చాయి. 18 ఏళ్లు పైబడిన వారికి 36 పేజీల సాధారణ పాస్‌పోర్ట్ కొత్తగా తీసుకునేందుకు లేదా రెన్యువల్ చేసుకోవడానికి రూ.2,500 చెల్లించాలి. 60 పేజీల పాస్‌పోర్ట్‌కు రూ.3,500 రుసుము ఖరారైంది. తత్కాల్ విధానంలో 36 పేజీలకు రూ.5,000, 60 పేజీలకు రూ.6,000గా రుసుమును నిర్ణయించారు. ఇక.. 18 ఏళ్లలోపు పిల్లలకు 36 పేజీల సాధారణ పాస్‌పోర్ట్ కొత్తగా తీసుకోవడానికి లేదా రెన్యువల్ చేసుకునేందుకు రూ.1,750 చెల్లించాలి. తత్కాల్ విధానంలో ఇదే పాస్‌పోర్ట్‌కు ఈ మొత్తం రూ.4,250గా ఉంది. 15 నుంచి 18 ఏళ్ల మధ్య వయసున్న మైనర్లు పూర్తి పదేళ్ల చెల్లుబాటుతో కూడిన పాస్‌పోర్ట్ కోసం దరఖాస్తు చేసుకునే కేటగిరీలోకి వస్తే, పెద్దలకు వర్తించే రుసుములే వర్తించనున్నాయి. కాగా.. 8 ఏళ్ల లోపు పిల్లలు, 60 ఏళ్లు పైబడిన సీనియర్ సిటిజన్లకు కొత్త పాస్‌పోర్ట్ కోసం చేసే దరఖాస్తులపై 10 శాతం డిస్కౌంట్ యథాతథంగా కొనసాగనుంది. అయితే.. ఈ డిస్కౌంట్ రెన్యువల్ దరఖాస్తులకు వర్తించదు. పాస్‌పోర్ట్ పోగొట్టుకున్నా లేదా డ్యామేజ్ అయినా మరలా కొత్త పాస్‌పోర్ట్ పొందేందుకు చెల్లించే రుసుములూ పెరిగాయి. 36 పేజీల పాస్‌పోర్ట్‌కు రూ.5,000; 60 పేజీల పాస్‌పోర్ట్‌కు రూ.6,000గా నిర్ణయించారు. పాస్‌పోర్ట్ ఆధారిత పోలీస్ క్లియరెన్స్ సర్టిఫికెట్(పీసీసీ), సరెండర్ సర్టిఫికెట్ తదితర సేవలకు రూ.750 చెల్లించాల్సి ఉంటుంది. కొత్త రుసుములు, నిబంధనలకు సంబంధించిన వివరాలను అఫీషియల్ పాస్‌పోర్ట్ వెబ్ పోర్టల్‌లో చెక్ చేసుకుని దరఖాస్తు చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

## తొలి డెంగ్యూ టీకా వచ్చేస్తోంది..!

**జై భీమ్ న్యూస్, బిజినెస్ :**
డెంగ్యూ నివారణకు తొలి టీకా 'క్యూడెంగ్యూ' వచ్చే ఏడాది తొలి అర్ధభాగంలో దేశీయంగా అందుబాటులోకి రాబోతున్నది. ఇందుకోసం జపాన్‌కు చెందిన టకెడా ఫార్మాస్యూటికల్ కంపెనీ... డాక్టర్ రెడ్డీస్ ల్యాబొరేటరీస్‌తో శుక్రవారం ఒప్పందాన్ని కుదుర్చుకున్నది. ఇరు సంస్థల మధ్య కుదిరిన ఒప్పందంలో భాగంగా దేశంలోని ప్రైవేట్ మార్కెట్‌లో ఈ టీకాను డాక్టర్ రెడ్డీస్ దేశీయంగా పంపిణీ చేయనుంది. స్థానిక అధికారిక ప్రక్రియలు పూర్తైన తర్వాత 2027 ప్రథమార్ధంలో టీకా అందుబాటులోకి వచ్చే అవకాశం ఉందని ఇరు సంస్థలు ఒక ప్రకటనలో వెల్లడించాయి. క్యూడెంగ్యూ టీకాకు కేంద్ర ఔషధ ప్రమాణ నియంత్రణ సంస్థ(సీడీఎస్‌సీఓ) ఇప్పటికే గ్రీన్‌సిగ్నల్ ఇచ్చిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా రెడ్డీస్ గ్లోబల్ జనరిక్ సీఈవో ఎంవీ రమణ మాట్లాడుతూ.. దేశంలో రెండో అతిపెద్ద వ్యాక్సిన్, తొలి ఆమోదిత డెంగ్యూ వ్యాక్సిన్‌ను ప్రవేశపెట్టడం దేశీయ ఆరోగ్య సంరక్షణ రంగానికి ఒక కీలక పరిణామమన్నారు. టకెడా ఫార్మాతో కుదుర్చుకున్న ఒప్పందంతో అర్హులైన వ్యక్తులకు క్యూడెంగ్యూను అందుబాటులోకి తీసుకురావడానికి, దేశంలో డెంగ్యూ భారాన్ని తగ్గించే ప్రయత్నాలకు తోడ్పాటునందించడానికి వీలు పడనున్నదన్నారు. టకెడా ఇంటర్నేషన్ బిజినెస్ హెడ్ మహేందర్ నాయక్ మాట్లాడుతూ..రెడ్డీతో కుదుర్చుకున్న ఒప్పందంతో భారత్‌లో తమ తొలి డెంగ్యూ వ్యాక్సిన్‌ను




విడుదల చేయడానికి లైన్‌క్లియర్ అయిందని, ఇప్పటికే 43 దేశాల్లో 32 మిలియన్ల డోస్‌లను డిస్ట్రిబ్యూట్ చేసినట్టు చెప్పారు. ప్రస్తుతం ప్రైవేట్ మార్కెట్‌లో చిన్నారులు, పెద్దలకు టీకాను అందించేందుకు ఏర్పాట్ల చేస్తున్నారు. భారత్‌లో డెంగ్యూ కేసులు గత రెండు దశాబ్దాల్లో 11 రెట్లు పెరిగినట్లు సంస్థలు పేర్కొన్నాయి. గతంలో డెంగీ సోకినవారు, ముందస్తు పరీక్షలు అవసరం లేకుండానే ఈ వ్యాక్సిన్‌ను తీసుకోవచ్చును. నాలుగు రకాల్లో డెండగీ వైరస్ వేరియంట్ల నుంచి రక్షణ కల్పించేలా రూపొందించిన క్యూడెంగా టీకా.. 4 నుంచి 40 ఏండ్ల వయసున్న వారు మూడు నెలల వ్యవధిలో 0.5 ఎంఎల్ చొప్పున రెండు మోతాదుల్లో ఈ టీకా వేసుకోవాల్సివుంటుంది.

## మూడీస్ రేటింగ్స్ హెచ్చరిక



**జై భీమ్ న్యూస్, బిజినెస్ :**
పెరుగుతున్న ముడి చమురు ధరలు, ఎల్ నినో కారణంగా ఏర్పడిన వర్షాభావ పరిస్థితులతో భారత్‌కు ద్రవ్యోల్బణం ప్రమాదం ఉన్నదని గ్లోబల్ క్రెడిట్ రేటింగ్స్ ఏజెన్సీ మూడీస్ హెచ్చరించింది. అమెరికా, ఇజ్రాయెల్-ఇరాన్ యుద్ధంతో అంతర్జాతీయ మార్కెట్‌లో క్రూడాయిల్ రేట్లు విజృంభిస్తున్న విషయం తెలిసిందే. ఆ మధ్య తగ్గినట్టే తగ్గి.. మళ్లీ ఇప్పుడు పరుగులు పెడుతున్నాయి మరి. బ్యారెల్ 100 డాలర్లను దాటేసింది. దీంతో మెజారిటీ ఇంధన అవసరాలను దిగుమతుల ద్వారానే తీర్చుకుంటున్న భారత్‌కు అధిక ధరల సెగ గట్టిగానే తగులుతున్నది. ఇంధన సరఫరా కనుగొనండిమిడిల్ ఈస్ట్‌లో మరోసారి ఉద్రిక్తకర వాతావరణం నెలకొనగా.. ఇంధన ఉత్పత్తి, సరఫరాలకు అది ఆటంకంగా మారింది. ఈ వార్‌లో అమెరికాకు మద్దతిస్తున్నాయంటూ గల్ఫ్ దేశాలపై ఇరాన్ దాడులకు దిగుతుండటం, కీలకమైన హొర్ముజ్ జల సంధిలో సరుకు రవాణా నౌకల రాకపోకలకు ఇబ్బందులు సృష్టిస్తుండటం.. భారత్ సహా అనేక దేశాల ఆర్థిక వ్యవస్థల్ని ప్రభావితం చేస్తున్నది. ఈ క్రమంలోనే తాజా మూడీస్ హెచ్చరికలు వచ్చాయి.

**వర్షపాతంపై..**
ఇక ఎల్ నినో కారణంగా మారిన వాతావరణ పరిస్థితులు.. ఈసారి వర్షపాతాన్ని గణనీయంగా తగ్గించేశాయి. వర్షాకాలం ముగింపు దశకు వస్తున్నా.. చెప్పుకోదగ్గ వర్షాలే లేకపోవడంతో వ్యవసాయాన్ని నీటి కొరత వేధిస్తున్నది. చాలా ప్రాంతాల్లో సాగునీరు అందక పంటలు ఎండిపోతున్న దుస్థితిని చూస్తూనే ఉన్నాం. దేశీయ వ్యవసాయ రంగం ఎక్కువగా వర్షాధారమేనన్నది విదితమే. ఫలితంగా మార్కెట్‌లో డిమాండ్‌కు తగ్గ ఆహారోత్పత్తుల సరఫరా ఉండకపోవచ్చన్న అంచనాలే కనిపిస్తున్నాయి. ప్రపంచ పటాలు పరిశీలించండి వీటన్నిటినీ దృష్టిలో పెట్టుకొనే మూడీస్ రేటింగ్స్ పైవిధంగా స్పందించింది. అయితే ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి (2026-27)గాను దేశ జీడీపీ వృద్ధిరేటు అంచనాను మూడీస్ 7 శాతానికి పెంచింది. ఇంతకుముందు ఇది 6 శాతంగా ఉన్నది. పశ్చిమాసియా సంక్షోభం ప్రభావాన్ని భారత్ ధీటుగా తట్టుకొంటున్నదని, అందుకే అంచనాలను పెంచుతున్నట్టు మూడీస్ పేర్కొన్నది.



## మానసిక ఆరోగ్య సమస్యలను తగ్గించేందుకు కొత్త విధానం..!

**జై భీమ్ న్యూస్, ఆరోగ్యం :**

ప్రెసిషన్ మానసిక ఆరోగ్య సమస్యలకు ప్రస్తుతం ఎక్కువగా లక్షణాలు, వైద్య చరిత్ర, నిపుణుల పరిశీలన ఆధారంగా చికిత్స అందిస్తున్నారు. అయితే ఒకే రకమైన మానసిక సమస్యగా నిర్ధారణ అయినప్పటికీ, ప్రతి వ్యక్తిలో దాని వెనుక ఉన్న జీవశాస్త్రపరమైన కారణాలు, లక్షణాల తీవ్రత, చికిత్సకు స్పందన భిన్నంగా ఉంటాయి. ఈ నేపథ్యంలో ప్రతి వ్యక్తికి సరిపోయే చికిత్సను గుర్తించేందుకు ప్రెసిషన్ సైకియాట్రీ అనే విధానం అభివృద్ధి చెందుతోంది. ఇందులో లక్షణాలతోపాటు జన్యు సమాచారం, మెదడు చిత్రాలు, జీవసంబంధ సూచికలు, ప్రవర్తనా విధానాలు, పర్యావరణ ప్రభావాలు వంటి అనేక అంశాలను కలిపి పరిశీలిస్తారు. దీని ప్రధాన లక్ష్యం మానసిక సమస్యలు వచ్చే ప్రమాదాన్ని ముందుగానే అంచనా వేయడం, లక్షణాలకు దోహదపడుతున్న అంశాలను గుర్తించడం, ఏ చికిత్స వ్యక్తికి ఎక్కువగా ఉపయోగపడే అవకాశం ఉందో తెలుసు కోవడం.ఈ విధానంలో జన్యు పరీక్షలు కూడా ఒక భాగ ంగా పరిశీలిస్తున్నారు. కొన్ని జన్యు వైవిధ్యాలు మందులు శరీరంలో ఎలా విచ్ఛిన్నమవుతాయనే దానిపై ప్రభావం చూపిస్తాయి. ముఖ్యంగా కొన్ని యాంటీడిప్రెసెంట్ మందుల విషయంలో సీవైపీ2డీ6, సీవైపీ2సీ19 వంటి జన్యువుల ప్రభావాన్ని పరిశోధించారు. అయితే జన్యు పరీక్ష చేయిం చుకుంటే వెంటనే ఈ మందే మీకు సరైనది అని చెప్పే స్థాయిలో ప్రస్తుతం ఆధారాలు లేవు. అలాగే ఎంఆర్ఐ వంటి మెదడు చిత్రీకరణ పద్ధతుల ద్వారా మెదడులోని నిర్మాణం, వివిధ భాగాల మధ్య అనుసంధానాన్ని పరిశీలి స్తూ, కొన్ని చికిత్సలకు స్పందనను ముందుగానే అంచనా వేయగలిగే సూచనలు ఉన్నాయా అనే దానిపై పరిశోధనలు జరుగుతున్నాయి. అయితే వీటిలో చాలా సూచికలను విస్తృతంగా, వివిధ వర్గాల ప్రజలపై నిర్వహించే అధ్యయనా లతో ఇంకా నిర్ధారించాల్సి ఉంది.రక్తంలో కనిపించే వాపు సంబంధిత ప్రోటీన్లు, జీవక్రియ సూచికలు, హార్మోన్లు వంటి అంశాలను కూడా పరిశోధకులు పరిశీలిస్తున్నారు. కొన్ని అధ్యయనాల్లో మానసిక సమస్యలతో సంబంధం ఉండే జీవసంబంధ సంకేతాలను గుర్తించినప్పటికీ, వాటి ఫలితాలను ఇతర పరిశోధనల్లో పునరావృతంగా నిర్ధారించాల్సి ఉంది. అందువల్ల ప్రస్తుతం రక్త పరీక్షతో నిరాశ వంటి మానసిక సమస్యలను కచ్చితంగా నిర్ధారించవచ్చని లేదా ఏ మందు పనిచేస్తుందో నిర్ణయించవచ్చని చెప్పడం సరైంది కాదు. కృత్రిమ మేధస్సు, యంత్ర అభ్యాస పద్ధతులను కూడా ఈ రంగంలో ఉపయోగిస్తున్నారు. లక్షణాలు, వైద్య రికార్డులు, జన్యు సమాచారం, మెదడు చిత్రాలు, ప్రవర్తనా వివరాలు వంటి పెద్ద మొత్తంలో సమాచారాన్ని విశ్లేషించడం ద్వారా సాధారణ వైద్య పరిశీలనలో గుర్తించడం కష్టమైన నమూనాలను గుర్తించేందుకు ప్రయత్నిస్తున్నారు.

**ఎవరికి ఉపయోగం..**

భవిష్యత్తులో వ్యక్తికి పనికిరాని చికిత్సలను తగ్గించి, సరైన చికిత్సను త్వరగా గుర్తించడంలో ప్రెసిషన్ సైకియాట్రీ సహాయపడే అవకాశం ఉంది. అయితే ఇది ప్రస్తుతం పూర్తి గా అభివృద్ధి చెందిన వైద్య విధానం కాదు. ఏ జీవసంబంధ సూచిక అయినా వ్యక్తిగత రోగికి చికిత్సను నిర్ణయించే స్థాయిలో పనిచేస్తుందో లేదో నిర్ధారించేందుకు మరిన్ని పెద్ద, విభిన్న వర్గాల ప్రజలతో కూడిన అధ్యయనాలు అవసరం. గోప్యత, జన్యు సమాచార భద్రత, కృత్రిమ మేధస్సులో పక్షపాతం, ఖర్చు, అందరికీ సమానంగా చికిత్స అందుబా టులో ఉండడం వంటి అంశాలు కూడా సవాళ్లుగా ఉన్నా యి. ముఖ్యంగా భారత్‌లో ఖరీదైన సాంకేతికత కొద్దిమంది కేంద్రాలకు మాత్రమే పరిమితమైతే, విస్తృత స్థాయిలో మానసిక ఆరోగ్య సంరక్షణను మార్చడం కష్టమవుతుంది. అందువల్ల ప్రెసిషన్ సైకియాట్రీ ప్రస్తుతం ఆశాజనకమైన పరిశోధనా రంగంగా ఉన్నప్పటికీ, ప్రతి వ్యక్తికి సరైన మానసిక మందును ఒకే పరీక్షతో గుర్తించే దశకు ఇంకా చేరుకోలేదని పరిశోధకులు చెబుతున్నారు.

## పెరుగుతున్న డెంగ్యూ, విష జ్వరాల కేసులు..

**జై భీమ్ న్యూస్, ఆరోగ్యం :**

వాతావరణ పరిస్థితుల్లో చోటుచేసుకుంటున్న అనూహ్య మార్పులు భారత్‌లో డెంగ్యూ, మలేరియా వంటి దోమల ద్వారా వ్యాపించే వ్యాధులతోపాటు వేడి సంబంధిత అనారోగ్యాల ముప్పును కూడా పెంచుతున్నాయని ప్రపంచ ఆరోగ్య సంస్థ హెచ్చరించింది. ఎల్‌నినో ప్రభావంతో సాధారణానికి భిన్నమైన ఉష్ణోగ్రతలు, ఎక్కువ కాలం కొనసాగే పొడి వాతావరణం, అకస్మాత్తుగా కురిసే భారీ వర్షాలు నమోదవుతున్నాయి. దీంతో వర్షాకాల వ్యాధులు, తీవ్రమైన వేడి కారణంగా వచ్చే ఆరోగ్య సమస్యలు ఒకేసారి పెరిగే పరిస్థితి ఏర్పడుతోంది. ఇప్పటికే ఢిల్లీలో ఆగస్టు నెలలో 90 కొత్త డెంగ్యూ కేసులు నమోదయ్యాయి. దీంతో ఆ సీజన్‌లో నమోదైన మొత్తం కేసుల సంఖ్య 311కి చేరింది. అదే సమయంలో మలేరియా కేసులు జూలైలో 17 నుంచి ఆగస్టులో 53కి పెరిగాయి.

ఎల్‌నినో కారణంగా ఏర్పడే వాతావరణ మార్పులు దోమల వృద్ధి, వ్యాధుల వ్యాప్తిపై ప్రభావం చూపుతున్నాయి. ఉష్ణోగ్రతలు పెరగడం వల్ల ఏడిస్ ఈజిప్టై దోమలో డెంగ్యూ వైరస్ అభివృద్ధి చెందే వేగం పెరుగుతుంది. మరోవైపు అసమాన వర్షపాతం కారణంగా ఇళ్లలోని నీటి నిల్వలు, కూలర్ల ట్రేలు, పూల కుండీల కింద ఉండే పాత్రలు, నిర్మాణ ప్రాంతాలు, కాలువల్లో నీరు నిలిచిపోతుంది. ఇవి దోమల పెరుగుదలకు అనుకూల ప్రాంతాలుగా మారుతాయి. అధిక ఉష్ణోగ్రతలు, పొడి వాతావరణం కలిసినప్పుడు వడదెబ్బ, శరీరంలో నీరు తగ్గిపోవడం, తీవ్రమైన వేడి కారణంగా ఇతర ఆరోగ్య సమస్యలు కూడా



పెరిగే అవకాశం ఉంటుంది.వేడి కారణంగా వచ్చే అనారోగ్యాలు, డెంగ్యూ లక్షణాలు కొన్ని సందర్భాల్లో ఒకేలా కనిపిస్తాయి. తీవ్రమైన వేడి వల్ల అలసట, తల తిరగడం, వేగంగా గుండె కొట్టుకోవడం, కండరాల్లో తీవ్రమైన నొప్పులు, గందరగోళం, శరీర ఉష్ణోగ్రత పెరగడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. డెంగ్యూ విషయంలో అధిక జ్వరం, కళ్ల వెనుక తీవ్రమైన నొప్పి, కీళ్లు, కండరాల్లో నొప్పులు, చర్మంపై దద్దుర్లు, వాంతులు లేదా వికారం, రక్తంలోని ప్లేట్‌లెట్ల సంఖ్య తగ్గడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. లక్షణాలు కనిపించినప్పుడు వాటిని నిర్లక్ష్యం చేయకుండా వైద్యుల సలహా తీసుకోవడం అవసరం.

**జాగ్రత్తలు తప్పనిసరి..**

డెంగ్యూ, వేడి సంబంధిత అనారోగ్యాల నుంచి రక్షణ పొందేందుకు ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి. వారానికి కనీసం ఒకసారి నీటి నిల్వ పాత్రలు, కూలర్ల ట్రేలు, పూల కుండీల కింద ఉండే పాత్రలను ఖాళీ చేసి శుభ్రంగా కడిగి ఆరబెట్టాలి. దోమల నివారణకు తగిన దోమల వికర్షకాలను ఉపయోగించడం, కిటికీలు, తలుపులకు మెష్ ఏర్పాటు చేసుకోవడం, పూర్తిగా శరీరాన్ని కప్పే పలుచని దుస్తులు ధరించడం ఉపయోగకరంగా ఉంటుంది. వేడి ఎక్కువగా ఉండే మధ్యాహ్న సమయంలో బయట శారీరక శ్రమను తగ్గించి, తగినంత నీరు, ఓఆర్ఎస్, కొబ్బరి నీరు లేదా ఎలక్ట్రోలైట్ ద్రవాలు తీసుకోవాలి. అలాగే బహిరంగ కాలువలు, నీరు పొంగిపొర్లే ట్యాంకులు, పేరుకుపోయిన చెత్త వంటి వాటిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడం ద్వారా దోమల పెరుగుదలను అరికట్టవచ్చు.

## మూత్రాశయ ఇన్‌ఫెక్షన్ ఉంటే సెప్సిస్ వస్తుందా..?

**జై భీమ్ న్యూస్, ఆరోగ్యం :**

మూత్ర నాళాల ఇన్ఫెక్షన్ (యూటీఐ) సా ధారణంగా చికిత్సతో తగ్గిపోయే సమస్యే. మూత్రం పోసేటప్పుడు మంట, తరచూ మూత్ర విసర్జన, కింది పొత్తికడుపులో అసౌ కర్యం, మూత్రం మసకగా లేదా దుర్వాసనతో ఉండడం వంటి లక్షణాలు కనిపిస్తా యి. చాలా సందర్భాల్లో ఇన్ఫెక్షన్ మూత్రా శ యానికే పరిమితమవుతుంది. అయితే ఇన్ఫెక్షన్‌ను నిర్లక్ష్యం చేయడం లేదా తీవ్రమైన లక్షణాలు కనిపించినా చికిత్స ఆలస్యం చే యడం వల్ల కొన్ని సందర్భాల్లో పరిస్థితి తీవ్రమవుతుంది. ఇన్ఫెక్షన్ మూత్రాశయం నుంచి మూత్రపిండాలకు చేరి, అక్కడి నుంచి రక్తం లోకి బ్యాక్టీరియా ప్రవేశిస్తే సెప్సిస్‌కు దారితీ సే అవకాశం ఉంటుంది. ఇది శరీరంలోని ముఖ్యమైన అవయవాల పనితీరును దెబ్బతీ సే తీవ్రమైన పరిస్థితి. అయితే ప్రతి యూ టీఐ సెప్సిస్‌గా మారుతుందని కాదు. ఇన్ఫె క్షన్ మూత్రపిండాలకు చేరినప్పుడు లక్షణా ల్లో మార్పు కనిపిస్తుంది. జ్వరం, చలి, వెన్ను లేదా పక్కటెముకల కింద నొప్పి, వికారం, వాంతులు, తీవ్రమైన నీరసం వంటి లక్ష ణాలు వస్తాయి. కొందరిలో మూత్రం పోసే టప్పుడు మంట, తరచూ మూత్రం రావడం కొనసాగుతుండగా, మరికొందరిలో ప్రధా నంగా జ్వరం, బలహీనత మాత్రమే కనిపిస్తా యి. బ్యాక్టీరియా రక్తంలోకి చేరినప్పుడు శరీరమంతా ప్రభావితమయ్యే ప్రతిచర్య మొదల వుతుంది. రక్తపోటు పడిపోవడం, గుండె వేగం



పెరగడం, మూత్రపిండాలు, ఊపిరితిత్తులు లేదా మెదడు వంటి అవయవాల పనితీరు దెబ్బతినడం వంటి పరిస్థితులు ఏర్పడతాయి. వృద్ధులు, మధుమేహం ఉన్న వారు, రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్నవారు, దీర్ఘకాలిక మూత్రపిండాల వ్యాధి ఉన్న వారు మరింత జాగ్రత్తగా ఉండాలి.

**ఎప్పుడు తీవ్రమవుతుంది..**

మూత్ర నాళాల్లో అడ్డంకులు ఉన్నవారిలో కూడా ఇన్ఫెక్షన్ నియంత్రించడం కష్టమవు తుంది. మూత్రపిండాల్లో రాళ్లు, పురుషుల్లో ప్రోస్టేట్ పరిమాణం పెరగడం, మూత్ర వ్యవ స్థలో నిర్మాణపరమైన సమస్యలు, మూత్ర కాథెటర్ ఉపయోగించడం వంటి పరిస్థితులు ప్రమాదాన్ని పెంచుతాయి. గర్భిణీల్లో కూడా యూటీఐ మూత్రపిండాల ఇన్ఫెక్షన్‌గా మారే అవకాశం ఎక్కువగా ఉండడంతో ప్రత్యేక శ్రద్ధ అవసరం. మూత్ర సంబంధిత లక్షణాలతో పాటు జ్వరం లేదా చలి, వెన్ను లేదా పక్క భాగంలో నొప్పి, పదేపదే వాంతులు, తీవ్రమైన బలహీనత, తల తిరగడం, గందరగోళం వంటి లక్షణాలు కనిపిస్తే ఆలస్యం చేయకుండా వైద్యులను సంప్రదించాలి. మూత్రం చాలా తక్కువగా రావడం, వేగంగా శ్వాస తీసుకోవడం, శ్వాస తీసుకో వడంలో ఇబ్బంది లేదా పరిస్థితి వేగంగా దిగజారుతున్నట్లు అనిపించడం అత్యవసర వైద్య సహాయం అవసరమయ్యే సంకేతాలు. సెప్సిస్ అనుమానం ఉంటే వైద్యులు రక్తపో టు, గుండె వేగం, శ్వాస వేగం, శరీర ఉష్ణోగ్రత, ఆక్సిజన్ స్థాయిలను పరిశీలిస్తా రు. రక్తం, మూత్ర పరీక్షలతో ఇన్ఫెక్షన్ తీవ్ర తను అంచనా వేస్తారు. మూత్రపిండాల్లో రాళ్లు లేదా మూత్ర ప్రవాహానికి అడ్డంకి ఉందని అనుమానం ఉంటే అల్ట్రాసౌండ్, సీటీ స్కాన్ వంటి పరీక్షలు చేస్తారు. బ్యాక్టీరియా ఇన్ఫెక్షన్ ఉన్నప్పుడు వైద్యుల సూచన మేరకు యాంటీబయాటిక్స్ ఇస్తారు. తీవ్రమైన పరిస్థితుల్లో ఆసుపత్రిలో సిర ద్వారా మందులు, ద్రవాలు ఇవ్వాల్సి వస్తుంది. పాత అనారోగ్యానికి మిగిలిన యాంటీబయాటిక్స్‌ను స్వయంగా వాడకూడదు. సరైన మందు, మోతాదు, వ్యవధి కోసం అవస రమైతే మూత్ర పరీక్ష, మూత్ర కల్చర్ పరీక్షలు చేస్తారు. సాధారణ యూటీఐ సాధారణంగా సెప్సిస్‌గా మారదు. అయితే లక్షణాలు తీవ్రమవుతున్నప్పుడు చికిత్స ఆలస్యం చేయకుండా ముందుగానే వైద్య సహాయం పొందడం చాలా ముఖ్యమని నిపుణులు చెబుతున్నారు.